నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
బుధవారం 28 -2-2024 పేజీలు 14

### రూ. 480 కోట్లకు స్టీల్‌ప్లాంట్

# భూముల అమ్మకానికి వేలం

**- ఆస్తుల అమ్మకానికి పెట్టుబడి దారుల మీట్‌కు భారీ స్పందన**
**-మార్చి 14న సీతమ్మధార హెచ్‌బీ కాలనీ, పెదగంట్యాడ, ఆటోనగర్ భూముల వేలం**
**-ఏర్పాట్లు చేస్తున్న ఎన్‌బీసీసీ, ఎన్ఎల్ఎంసీ**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్ :** స్టీల్‌ప్లాంట్‌కు ఎన్నో ఏళ్ల నుంచి ఆస్తులుగా ఉన్న భూములను విక్రయించనుంది. విశాఖలో ఖరీదైన సీతమ్మధార హెచ్‌బీ కాలనీలో స్టీల్‌ప్లాంట్‌కు పెద్ద ఎత్తున భూములున్నాయి. ఈ ప్రాంతంలో చదరపు గజం స్థలం రూ. లక్ష వరకూ ఉంది. అయితే ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 85800 వరకూ ఉంది. భారీ ఎత్తున డిమాండ్ ఉండే ఈ ప్రాంతంలో మొత్తం 14 బ్లాక్‌లు అమ్మకానికి పెట్టారు. హెచ్‌బీ కాలనీలో ప్లాట్ పరిమాణం 129 నుండి 450 చదరపు గజాల వరకు ఉంటుంది. దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 70,200/- నుండి రూ. 85,800/- వరకు, మొత్తం అందుబాటులో ఉన్న ప్లాట్లు 111 ఉన్నాయి. బ్లాక్ పరిమాణం 635 నుంచి 5350 మిగతా 2లో

### వి ఎం ఆర్‌డిఏ చైర్ పర్సన్‌గా

# సనపల చంద్రమౌళి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి ఎం ఆర్ డి ఏ)చైర్ పర్సన్ గా సనపల చంద్రమౌళి నియమితులయ్యారు. విద్యావంతుడు న్యాయ శాస్త్రం మాస్టర్ డిగ్రీ బిజనెస్ మేనేజ్మెంట్ లో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసి వ్యాపారవేత్తగా కొనసాగుతూ రాజకీయాలపై మక్కువతో సనపల చంద్రమౌళి వైసిపి ఆవిర్భావం నుంచి విశేష సేవలు అందించారు. మాధవధార వైసిపి వార్డు అధ్యక్షునిగా, ఉత్తర మిగతా 2లో

### బీజేపీ మతతత్వ పార్టీ కాదు

# నిఖార్సైన సెక్యులర్ పార్టీ..!

**దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కట్టుబడి దేశాన్ని నిర్మిస్తున్నాం**
**దేశ సంస్థాగత నిర్మాణం మోడీ లక్ష్యం-భారత్ రైజింగ్ ఎలైట్ మీట్‌లో రాజ్ నాథ్ సింగ్**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కట్టుబడి ప్రణాళికలు రూపొందించడం మా ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మంగళవారం విశాఖ చిల్డ్రన్స్ ఎరీనాలో బీజేపీ నిర్వహించిన భారత్ రైజింగ్ ఎలైట్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ దేశ సంస్థాగత నిర్మాణం మోదీ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాలకు బీజేపీ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించాల్సిందిగా కోరారు. ద్రవ్య లోటుతో ప్రపంచంలో అనేక దేశాలు అతలాకుతలం అవుతుంటే లోటు బడ్జెట్ మిగతా 2లో



### గాజువాకలో అగ్నిప్రమాదం..

# భారీగా ఆస్తి నష్టం


2లో

# నేను ఎన్టీఆర్ అభిమానిని.. కొణతాల



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, టీడీపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కు అత్యంత వీరాభిమానినని మాజీ మంత్రి జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. మంగళవారం రింగ్ రోడ్ లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తాను చిన్నతనం నుంచే ఎన్టీఆర్ కి గొప్ప అభిమానిని అంటూ గుర్తు చేశారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. నైతిక విలువలతో మిగతా 2లో

### సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

# జీవీఎంసీ కమిషనర్


2లో

# మెట్టు దిగి బెట్టు వీడి.. సయోధ్య దిశగా..

**విభేదాలకు కాయకల్ప చికిత్స.. మాజీ ఎమ్మెల్సీ వర్గం**
**తెదేపా అభ్యర్థి బోనెలతో కలిసి సాగేందుకు సిద్ధం**



**పార్వతీపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:** హమ్మయ్య పార్వతీపురం తెలుగుదేశం పార్టీలో తలెత్తిన వర్గ విభేదాలు, గ్రూపులాటలకు తెరపడిందా.. మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ద్వారపురెడ్డి జగదీష్ బొబ్బిలి చిరంజీవులు, నియోజ కవర్గ తెదేపా అభ్యర్థి బోనెల విజయచంద్ర లనడుమ ఉన్న అభిప్రాయ బేధాలు తొలగిపోయి ఆయా వర్గాల కార్యకర్తలు నడు మిగతా 2లో

### ఎమ్మెల్యే ఎంపీలకే

# రక్షణ లేదు!

**విష సంస్కృతి**
**జగన్ రెడ్డి చలువే**
**ఎమ్మెల్యే వెలగపూడి**
**రామకృష్ణబాబు ఎద్దేవా**



విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్ :విశాఖలో విష సంస్కృతి జగన్ రెడ్డి చలువే అని తూర్పు నియోజకవర్గం మిగతా 2లో

### ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోలేదు..

# లంగరు వేశాం..

**అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేశాం -బ్రిడ్జి తెగిపోయిందన్న వార్తలను ఖండించిన వీఎంఆర్డీఏ కమిషనర్**
**-మాధ్యమాల ద్వారా పర్యాటకులను భయభ్రాంతులకు గురి చేయటం సరికాదని ఉద్ఘాటన**



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్ :** పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునే క్రమంలో విశాఖ సాగరతీరంలో ఏర్పాటు చేసిన ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోయిందన్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని.. మాక్ డ్రిల్ లో భాగంగానే టి- పాయింట్‌ను వేరు చేశామని స్పష్టం చేస్తూ వీఎంఆర్డీఏ కమిషనర్ డా. ఎ. మల్లిఖార్జున మంగళవారం మిగతా 2లో

# బీజేపీ మతతత్వ పార్టీ కాదునిఖార్సైన సెక్యులర్ పార్టీ..!

మొదటి పేజీ తరువాయి

లేని దేశంగా భారత్ అవిర్భవించిందన్నారు. ఖతార్ లో గూఢ చర్యం కేసులో చిక్కుకుని శిక్ష అనుభవిస్తున్న భారత్ మాజీ నేవీ అధికారులను సురక్షితంగా స్వదేశానికి రప్పించిన దౌత్య నీతి ప్రధాని కారణంగా సాధ్యం అయ్యిందన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న వేలాది మంది విద్యార్థులను స్వదేశానికి తెచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదని, కేవలం రాజకీయాల కోసమే భారతీయ జనతాపార్టీ లేదు, దేశాన్ని ప్రపంచ అగ్ర స్థానం లో నిలపాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోందన్నారు. ట్రిపుల్ తలాక్, సివిల్ కామన్ కోడ్, అయోధ్య రామాలయం, ఆర్టికల్ 377 ద్వారా కాశ్మీర్ లో స్వేచ్ఛా వాయువులు లాంటి సాహసోపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. 2027 నాటికి భారత్ మూడో ఆర్థిక శక్తి గా నిలబడడంలో ఎలాంటి సందేహం లేదని, 2047 నాటికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామన్నారు. లావాదేవీల్లో భారత్ ప్రపంచంలో నెంబర్ 1 గా ఉందన్నారు. ఎన్నికలు, ప్రభుత్వం ఏర్పాటు కోసం పని చేస్తున్న ప్రభుత్వం బీజేపీదేనని, రాబోయే ఐదు - ఏడేళ్ల కాలంలో ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు కానున్నాయని చెప్పారు. భారతీయ జనతా పార్టీ మతతత్వ పార్టీ కాదు నికార్సైన సెక్యులర్ పార్టీగా ప్రపంచం గుర్తించిందన్నారు. సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భాష, ప్రాంతీయ వాదం పేరుతో సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాల్సిందేనన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో బీజేపీ ఓట్ బ్యాంక్ బాగా పెరిగిందని, బీజేపీ ఒకరోజు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఉత్తరాది పార్టీ కనుక దక్షిణాదిలో పనేంటాని అడుగుతున్నారని, హిందీ మాట్లాడని రాష్ట్రాల లోనూ మేం అధికారంలో వున్నామన్నారు. అనేక రాష్ట్రాలలో సెకండ్ ప్లేస్‌లో బీజేపీ ఉందని, కుటుంబ పాలన, అవినీతికి కాంగ్రెస్ పార్టీ అమ్మ లాంటిదని ఆరోపించారు. రఫేల్ విమానాలను అడ్డుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తే....దేశీయ నైపుణ్యం తో అద్భుతమైన ఉత్పత్తి నీ సాధిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, ఎంపీ జీవీఎల్ నర్సింహారావు, సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# వి ఎం ఆర్‌డిఏ చైర్ పర్సన్‌గా సనపల చంద్రమౌళి

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ కన్వీనర్ గా, రాష్ట్ర కార్యదర్శిగా అందరితో కలిసిమెలిసి పనిచేశారు. పార్టీ పెద్ద నాయకులతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరితో సన్నిహితంగా పార్టీలో కొనసాగారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం తాజాగా వి ఎం ఆర్ డి ఏ చైర్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించింది. పార్టీ ఆదేశాల మేరకు చంద్రమౌళి త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు చంద్రమౌళి ఓ ప్రకటన విడుదల చేశారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రాంతీయ సమన్వయ కర్త, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ ఇతర నాయకులకు చంద్రమౌళి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గాజువాకలో అగ్నిప్రమాదం.. భారీగా ఆస్తి నష్టం

,విశాఖపట్నం: నగరంలోని గాజువాకలో ఉన్న ఆకాష్ బైజూస్ విద్యాసంస్థలకు చెందిన భవనంలో మంగళవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఫైర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. ఎంతకీ మంటలు అదుపులోకి రాకపోవడంతో సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లో మూడు ఫ్లోర్లు అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు తెలుస్తోంది. అగ్ని ప్రమాద తీవ్రత అంతకంతకూ పెరుగుతున్నట్లు సమాచారం. బిల్డింగ్ వెనుక భాగానికి మంటలు వ్యాపించాయి. బిల్డింగ్ వెనుక నివాసాలుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆధునిక యంత్రాలతో మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ. 480 కోట్లకు స్టీల్‌ప్లాంట్ భూముల అమ్మకానికి వేలం

మొదటి పేజీ తరువాయి

చదరపు గజాల వరకు ఉంటుంది. దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 78,000 నుండి రూ. 85,800, ఉండగా అలాంటి 14 బ్లాక్ లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం విశాఖపట్నంలోని హెచ్‌బీ కాలనీ-మద్దిలపాలెం (11.80 ఎకరాలు), ఆటో నగర్ (2.0 ఎకరాలు), పెదగంట్యాడ (0.089 ఎకరాలు)లో మొత్తం 13.89 ఎకరాల విస్తీర్ణంలో వేర్వేరు ల్యాండ్ ప్లాట్లు/బ్లాక్‌లను అమ్మకానికి పెట్టారు. మంగళవారం ఈ నాన్-కోర్ ఆస్తుల విక్రయం కోసం పెట్టుబడిదారుల(ఇన్వెస్టర్స్ మీట్ ) సమావేశానికి మంచి స్పందన వచ్చిందని అధికార వర్గాలు ప్రకటించాయి. నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ (ఎన్‌బీసీసీ, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ (ఎన్ఎల్ఎంసీ), సంస్థలన్నీ సంయుక్తంగా విశాఖలోని ఓ హోటల్‌లో పెట్టుబడిదారుల సమావేశాన్ని నిర్వహించింది, ఈ ఇన్వెస్టర్స్ మీట్ ఈ రోజు నగరం లో ఒక హోటల్ లో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలోని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యొక్క కార్పొరేట్ సంస్థ అయిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ యాజమాన్యంలోని ల్యాండ్ పార్శిల్ బ్లాకులు/ప్లాట్ల ఔట్‌రైట్ సేల్ కోసం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్‌బీసీసీ ఇంజనీరింగ్ జీఎం జి. రాజారాం, ఆర్ఐఎన్ఎల్ హెచ్‌ఆర్ చీఫ్ జనరల్ మేనేజర్ గాంధీ,ఎన్ఎంఎల్‌సీ జీఎం రోహిన్ కొప్పురవూరి, తదితరులు పెట్టుబడిదారుల సమావేశంలో సంభాషించారు. ఆటో నగర్‌లోని బ్లాక్‌ల పరిమాణం 1676 నుంచి 2895 స్క్వేర్ యార్డ్ వరకు ఉంటుంది. దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 30,000/- నుండి రూ. 32,000/- వరకు ఉంటుంది. అటువంటివి 4 బ్లాక్ లు అందుబాటులో ఉన్నాయి. అలాగే పెగంట్యాడలో అందుబాటులో ఉన్న సింగిల్ బ్లాక్ పరిమాణం 435 చదరపు గజాలు మరియు దాని రిజర్వ్ ధర చదరపు గజానికి రూ. 20,500/-.గా ప్రకటించారు. ఈ ఆస్తి మొత్తం రిజర్వ్ ధర విలువ సుమారుగా రూ 480 కోట్లుగా ఉంటుంది. వేలంలో పాల్గొనడానికి దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ మార్చి 05గా నిర్ణయించారు. ఇదిలా ఉండగా వేలం మార్చి 14న ప్రారంభమవుతుంది.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఫిబ్రవరి 28వ తేదీన విశాఖ నగరానికి సందర్భంగా నగర సుందరీకరణ పరిశుభ్రత పనులను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ జీవీఎంసీ అధికారులతో కలిసి జోన్ 4 లో కోస్టల్ బ్యాటరీ జంక్షన్ నుండి బీచ్ రోడ్లను, సెంటర్ మీడియన్, లైటింగ్, పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ అంతటా పరిశీలించారు. ఫిబ్రవరి 28 బుధవారం విశాఖ నగరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ శ్రీ కోలా గురువులు వారి కుమారుని వివాహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరానికి విచ్చేయనున్నారన్నారు. బీచ్ రోడ్ లో రోడ్ల పరిశుభ్రత, పారిశుధ్యం, సెంటర్ మీడియన్ లైటింగ్, గ్రీనరీ తదితర పనుల్లో ఆటంకాలు లేకుండా చర్యలు చేపడుతూ పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్ విజయలక్ష్మి ని , రోడ్డులో వీధి వర్తకుల తోపుడుబండ్లు రహదారికి ఆటంకం లేకుండా చూడాలని చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్ ను, రోడ్లపై ఎక్కడైనా గుంతలు ఉంటే మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఏయు కన్వెన్షన్ సెంటర్ పరిశీలనలో వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ను వివాహ ఏర్పాట్లను, సీఎం కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకుని , కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో పరిశుభ్రత పనులను వెంటనే చేపట్టాలని జోనల్ కమిషనర్ విజయలక్ష్మి ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణరాజు, చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్, ఈఈ రత్నాకర్ రెడ్డి, ఏసిపి వెంకటేశ్వరరావు , డిపిఓ వినయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేను ఎన్టీఆర్ అభిమానిని.. కొణతాల

మొదటి పేజీ తరువాయి

రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగువాడు పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయినప్పుడు ఆయనకు పోటీ పెట్టకుండా ఏకగ్రీవంగా పార్లమెంటు కు గెలుపొందేందుకు ఎన్టీఆర్ సహకరించిన తీరు అందరి ప్రశంసలను అందుకుందన్నారు. తాను అప్పుడు ఎంపీగా పని చేశానని గుర్తు చేశారు. ఎన్టీఆర్ గండిపేటలో శిక్షణ పెట్టి ఎంతోమందిని నాయకులుగా తీర్చిదిద్దారని చెప్పారు. చంద్రబాబు కూడా మంచి రాజకీయ వేత్తని కొనియాడారు. జనసేన, తెలుగుదేశం పార్టీ పొత్తు చారిత్రాత్మక అవసరం అన్నారు. బ్రిటిష్ పాలనను తలపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రానికి చారిత్రాత్మక అవసరం అని ఆయన అన్నారు. కృష్ణార్జునలుగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రజలు మద్దతు తెలియజేయాల్సిన అవసరాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సి ఉందన్నారు. మీ అందరి సహకారం కావాలని అభ్యర్థించారు. ముందు ముందు జనసేన టిడిపి ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్దాం అన్నారు. ఈ పొత్తు ఇలాగే కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎటువంటి హామీ తీసుకోకుండా బేషరతుగా జనసేనలో చేరానని పవన్ కళ్యాణ్ ఆశయాలు తనకు నచ్చాయని గుర్తు చేశారు. త్వరలోనే జగదీష్ ని, మిమ్మల్ని కలిసినట్లే పీలా గోవింద సత్యనారాయణ ను కలుస్తానని అందరినీ సమన్వయపరచుకొని ముందుకు వెళ్తానని చెప్పారు. పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు డాక్టర్ కేకే నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే మా ముందున్న లక్ష్యం అన్నారు. అందుకు తమ సహకారం రామకృష్ణకు ఉంటుందన్నారు. అందరూ ఆయన విజయానికి సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. రామకృష్ణ వ్యక్తిత్వాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గల్లా కొండలరావు, దూలం గోపి, తాడి రామకృష్ణ, తెలుగుదేశం నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, పొలిమేర నాయుడు, కాంద్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం, జనసేన క్యాడర్ కొణతాల రామకృష్ణ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇరు పార్టీల కార్యకర్తలతో టీడీపీ జిల్లా కార్యాలయం కిటకిటలాడింది

# మెట్టు దిగి బెట్టు వీడి.. సయోధ్య దిశగా..

మొదటి పేజీ తరువాయి

మ ఎడమొహంపెడ మొహం ఇబ్బందులు ఆగిపోయాయా అంతరం తరిగి అంతర్ మదనం కలిగి సమస్యలు సద్దుమనిగాయా మరింత ముఖ్యంగా అధిష్టానం వార్నింగులకు తలొగ్గి జగదీష్ కోటరి రాజీ ఫార్ములా ఎంచుకొని ఒక మెట్టు దిగి బెట్టు వీడి కాయకల్ప చికిత్సకు ఉపక్రమించిందా అంటే అవుననే సమాధానం తెలుగుదేశం పార్టీ వర్గాల్లో వినిపిస్తుంది. గత కొద్ది రోజులుగా తేదేపా అభ్యర్థి బోనెలకు మాజీ ఎమ్మెల్సీ జగదీష్ వర్గాల మధ్య సోషల్ మీడియా సాక్షిగా బలమైన ఆరోపణలు ప్రత్యారోపణలు తారాస్థాయికి చేరుకొని ఒకానొక దశలో అసమ్మతి వర్గం పార్టీని వీడి బయటకు వస్తుందన్న గుసగుసలు నియోజకవర్గంలో బలంగా వినిపించాయి. అన్నీ ఉండి అల్లుడి నోట్లో శని అన్న చందంగా ప్రజల్లో టిడిపికి పట్టు ఉండి నాయకుల నిర్వాకం మూలంగా రచ్చ గెలిచి ఇంట గెలవలేక పోతుందా అని నిరాశ కార్యకర్తల్లో ఉండేది. ఎట్టకేలకు వాటి అన్నింటికీ చెక్ పెడుతూ అధికార వైకాపా ఆనందానికి అడ్డుకట్ట వేస్తూ మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మంగళవారం ఉదయం అందుబాటులో ఉన్న తెదేపా కార్యకర్తలతో సమావేశమై పార్టీలో ప్రస్తుత పరిస్థితిపై సమీక్షించారు. బోనెల విజయచంద్రకు పగ్గాలు వచ్చిన నాటి నుండి తమ వర్గానికి జరుగుతున్న అవమానాలు,హేళనలఉ గురించి చర్చించి అంతిమంగా అందరికీ పార్టీ ముఖ్యమని అధినేత చంద్రబాబు నాయుడుని మరో మారు ముఖ్యమంత్రిగా చేయడం కర్తవ్యం అని ఆ దిశగా ముందుకు పోవాలని తెలుగుదేశం పార్టీ గెలుపుకు రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని అందుకు ఒక మెట్టు దిగిన తప్పు లేదని నిర్ణయానికి వచ్చాయి.అనంతరం బోనెల విజయ్ చంద్రకు సమావేశానికి పిలిచి ఆయా వర్గాలకు జరుగుతున్న అవమానాలు అనంతరం మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇంతవరకు జరిగింది బీడ కలగా భావించి మరిచిపోదామని ఇకమీదట కార్యకర్తలు కూడా ఏ వేదిక ద్వారా ఆరోపణలు ప్రత్యేక రూపంలో బాహాటంగా చేయకూడదని సమస్యలు ఉంటే నేరుగా నాయకులకు వద్దకు వచ్చి ప్రస్తావించి పరిష్కరించుకోవాలని సూచించారు. పార్టీ విధి విధానాలకు అనుసరించి అంతా కలిసికట్టుగా ముందుకు పోయి సమిష్ఠ కార్యక్రమాలను చేపట్టాలని అంతిమంగా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించాలని కోరారు బోనెల విజయ్ చంద్ర కూడా అదే దిశగా అడుగులు వేయాలని నాయకుల మధ్య అంతరాలు లేవని కేవలం కార్యకర్తల వారి ఉనికి కోసం సోషల్ మీడియాలో గ్యాప్ పెంచారని ఇకమీదట అటువంటి పొరపాట్లు జరగకుండా నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యతను అందరము సమిష్టిగా తీసుకోవాలని పార్వతిపురం ఎమ్మెల్యే గెలుపు చంద్రబాబు నాయుడుకి కానుక ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# గిరిజనులకు మెరుగైన వైద్యం అందించండి

## ఐటిడిఏ పిఓ వి. అభిషేక్

పాడేరు,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ :అనారోగ్య సమస్యలతో కెజిహెచ్ కు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. మంగళవారం కెజిహెచ్లో ఉన్న ట్రైబల్ సెల్ ను సందర్శించారు. రాజేంద్ర ప్రసాద్ వార్డు లో వైద్యం పొందుతున్న గిరిజనులను, విద్యార్థులను పరామర్శించారు. కె.జి.హెచ్ లో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పొందుతున్న గిరిజనులు ఎవరూ ఆందోళ చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహణకు, నాణ్యమైన మందులు సరఫరా చేయడానికి ఐటిడి ఏ నుండి కెజిహెచ్ కు పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పారు ట్రైబల్ సెల్కు ఒక అంబులెన్సు ఉందన్నారు. మరొక అంబులెన్సును





కేటాయించామని చెప్పారు. బాధపడుతున్న 268 వివిద ఆరోగ్య సమస్యలతో విద్యార్థులను కెజిహెచ్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. వారిలో 247 మంది పిల్లల పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు. 13 మంది వైద్య సేవలు పొందుతున్నారని, పూర్తి స్థాయిలో వైద్యం అందించి నప్పటికి 8 మంది పిల్లలు దురదృష్ట వశాత్తు మృత్యువాత పడ్డారని చెప్పారు. ముగ్గురు పిల్లలను ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ఆరోగ్య శ్రీలో ఉచిత వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. పాడేరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి వైద్యాధికారిని కెజిహెచ్కు డిప్యూట్ చేసామన్నారు. ట్రైబల్ సెల్ వైద్యులు డా. సంపత్ నిరంతరం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. చిన్న పిల్లలకు అవసరమైన శస్త్ర చికిత్సలు చేయడానికి తిరుపతి పద్మావతి ఆసుపత్రి అధికారులతో చర్చించామని చెప్పారు. పాడేరు డివిజన్ పరిధిలోని గురుకులాలు, ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, ట్రైబల్ సెల్ వైద్యాధికారి డా. సంపత్, కెజిహెచ్ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనర్జీ అసిస్టెంట్ల అసోసియేషన్ జిల్లా

# నూతన కార్యవర్గం ఎన్నిక



**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయం ఎనర్జీ అసిస్టెంట్లు అసోసియేషన్ (ఏబిటియుసి)అనకాపల్లి జిల్లా ప్రథమ మహాసభ మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభ కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి వి మంజునాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం మన అందరం ఐక్యతతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి వి మంజునాథ్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు గా రాజాన దొరబాబు, అధ్యక్షులు గా కె రమేష్,కార్యనిర్వహణ అధ్యక్షులు గా జి శ్రీను,ప్రధాన కార్యదర్శి గా జి. సన్యాసి నాయుడు, కోశాధికారి గా వై గణేష్ లను ఎన్నుకున్నారు. మరో 11 మంది సమితి సభ్యులను ఎన్నుకున్నారు.

## అర్ అర్ కోలనిలో ఘనంగా నిర్మలమ్మ తల్లి పండుగ



**అచ్యుతాపురం ఫిబ్రవరి 27 మేజర్న్యూస్:** మండలంలో పూడి అర్ అర్ కోలనిలో సర్పంచ్ లాలం శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం నిర్మలమ్మ తల్లి పండుగ ఘనంగా నిర్వహించారు.వేకువ జామునుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు లైన్లు కట్టారు.వచ్చిన భక్తులుకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అలయ కమిటీ సభ్యులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నక్కపల్లి ఉపతహశీల్దర్గా సత్యనారాయణ

**నక్కపల్లి,ఫిబ్రవరి 27, మేజర్న్యూస్:**నక్కపల్లి ఉప తహశీల్దర్ గా డి.వి.బి సత్యనారాయణ భాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నక్కపల్లి లో భాధ్యత చేపట్టారు.అనకాపల్లి కలెక్టర్ ఆఫీసులో పనిచేసిన సత్యనారాయణ బదిలీపై నక్కపల్లికి వచ్చారు

## మారుమూల గ్రామాల్లో

# రోడ్డు కల్పించడమే వైసీపీ ధ్యేయం

### ఎంపిపి, జెడ్పిటిసి



**దుంబ్రిగుడ ఫిబ్రవరి 27, మేజర్న్యూస్:** రోడ్డు సౌకర్యం లేని మారుమూల గిరి గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని స్థానిక మండల ఎంపీపీ బి ఈశ్వరి జెడ్పిటిసి సిహెచ్ జానకమ్మ చెప్పారు. మండలంలోని గసభ రోడ్డు జంక్షన్ నుంచి సిరసగూడ మీదుగా సిమిలిగూడ వరకు రూ 65 లక్షలతో నూతనంగా మంజూరైన గ్రావెల్ రోడ్డును ఎంపీపీ, జడ్పీటిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిమిలిగూడ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక గత నెల రోజుల క్రితం ఆ గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే పాల్గుణ దగ్గరకు వెళ్ళగా అప్పుడు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. హామినిచ్చి నెల రోజుల్లోనే ఎమ్మెల్యే తన నిధుల నుంచి రోడ్డు నిర్మాణానికి మంజూరు చేశారన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో సిరసిగూడ సిమిలిగూడ గ్రామస్తులకు రవాణా కష్టాలు తీరుతాయని చెప్పారు. వైసిపి ప్రభుత్వం హయంలోనే మారుమూల గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, విద్య వైద్యం వంటి కనీస మౌలిక సౌకర్యాలు అందుతున్నాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ జేమ్మ, వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్ ,సర్పంచ్ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బి సింహాచలం, సిహెచ్ కృష్ణారావు, ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోలేదు.. లంగరు వేశాం..

మొదటి పేజీ తరువాయి

ఓ ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్టణం లాంటి మహా నగరం ఖ్యాతిని మరింత పెంచేందుకు విశేషమైన కృషి చేస్తున్నామని దానిలో భాగంగా కేరళలో అమలు చేస్తున్న ప్రాజెక్టును అధ్యయనం చేసి విశాఖ వేదికగా ఫ్లోటింగ్ బ్రిడ్జిని ప్రారంభించామని పేర్కొన్నారు. సోమవారం వాతావరణంలో ప్రతికూలత వల్ల అలల తాకిడి ఎక్కువగా ఉండటంతో ముందుగానే పర్యాటకులను అనుమతించలేదని, ఒక్క టికెట్ కూడా విక్రయించలేదని స్పష్టం చేశారు. టికెట్లు అమ్మకుండా.. పర్యాటకులను అనుమతించకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ.. సంబంధిత వాస్తవాలను తెలియజేస్తూ ప్రకటన విడుదల చేసినప్పటికీ.. వాస్తవాలను దాటి పెనుప్రమాదం తప్పిందని వార్తలు ప్రచురించటం సరికాదని పేర్కొన్నారు. వాస్తవానికి బ్రిడ్జి తెగిపోలేదని... మాక్ డ్రిల్ లో భాగంగా రెండింటినీ వేరు చేసి లంగరు వేశామని వీఎంఆర్డీఏ కమిషనర్ స్పష్టం చేశారు. సముద్రంలో ప్రతికూల పరిస్థితులున్న సమయాల్లో ఇలాంటి మాక్ డ్రిల్స్ భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని చెప్పారు. ప్రధాన వంతెన, టీ పాయింట్ విడివిడిగా ఉండటం చూసి తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు. తెగిపోయినట్లయితే ఆ భాగాలు సముద్రంలోకి కొట్టుకుపోవటం లేదా ఒడ్డుకు రావటం జరిగేది.. కానీ ఒకచోట స్థిరంగా ఉన్నాయని.. లంగరు వేయటం వల్లనే అక్కడ నిలిచి ఉన్నాయని స్పష్టం చేశారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించామని, అవసరమైన అనుమతులు వచ్చిన తర్వాత మాత్రమే ఫ్లోటింగ్ బ్రిడ్జిని ప్రారంభించామని వీఎంఆర్డీఏ కమిషనర్ గుర్తు చేశారు. ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి ముందు జిల్లా నుంచి అధికారుల బృందం కేరళ వెళ్లి అక్కడ నడుపుతున్న ప్రాజెక్టును పరిశీలించారని వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని సముద్ర అధ్యయన నిపుణుల సూచనల మేరకు ప్రస్తుతం బ్రిడ్జి ఏర్పాటు చేసిన స్థలాన్ని నిర్ణయించామని స్పష్టం చేశారు. అలాగే బ్రిడ్జిని నిపుణుల సహకారంతో పటిష్టంగా ఏర్పాటు చేశామని చెప్పారు. 100 మీటర్ల పొడవైన వంతెన నీటిపై తేలియాడేలా, అలల తాకిడికి దెబ్బతినకుండా ఉండేలా 38 యాంకర్లను ఉపయోగించామని పేర్కొన్నారు. వాటిలో 150 కేజీల బరువు కలవి నాలుగు, 200 కేజీల బరువు కలవి 14, మరొక ఇరవై 500 కేజీలవి ఉన్నాయని వివరించారు. సందర్శకుల రక్షణ నిమిత్తం నిత్యం పదిమంది గజ ఈతగాళ్లు, రెండు లైఫ్ బోట్లు, లైఫ్ బాయ్ గార్డులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. బ్రిడ్జిపై సందర్శకులతో పాటు ఇద్దరు లైఫ్ గార్డులు వారి వెంటే ఉండేలా, ప్రజల రక్షణకు సంబంధించిన అంశాలపై సిబ్బందికి క్రమం తప్పకుండా శిక్షణ ఇచ్చేలా ఇండియన్ నేవీ విశ్రాంత అధికారి, మెరైన్ కమాండోను అందుబాటులో ఉంచామన్నారు. పర్యవేక్షణ కొరకు సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేశామని, పబ్లిక్ అడ్రస్ సిస్టం కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. 26వ తేదీ నాడు సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల ప్రభావంతో అలల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో వంతెన పటిష్టతను పరిశీలించేందుకు దాన్ని విడదీసి పరీక్షించామని వీఎంఆర్డీఏ కమిషనర్ పేర్కొన్నారు. వంతెన, వ్యూ పాయింట్ మధ్య ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ఫోటో తీసి దుష్ప్రచారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మాక్ డ్రిల్స్ భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని.. ఇలాంటి అంశాలపై వార్తలు రాసే ముందు సంబంధిత అధికారుల నుంచి వివరాలు తీసుకొని ధ్రువీకరించుకొని ప్రచురించాలని సూచించారు. సంచలనాల కోసం అసత్య వార్తలను ప్రచురించరాదని విజ్ఞప్తి చేశారు. విశాఖ మహా నగరం ఖ్యాతిని మరింత పెంచేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు.

# ఎమ్మెల్యే ఎంపీలకే రక్షణ లేదు!

మొదటి పేజీ తరువాయి

శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకి బెదిరింపు ఫోన్లు వచ్చిన నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ని మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చిన బెదిరింపు కాల్స్ పై సి పి తెలియజేయగా ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. చరిత్రలో లేని విధంగా వైసిపి అధికారులకు వచ్చిన తర్వాతే విశాఖలో విష సంస్కృతి నెలకొందన్నారు. ఈనెల 24,25 తేదీల్లో రాత్రివేళ వచ్చిన ఇంటర్నేషనల్ కాల్స్ నెంబర్ల తో లిఖితపూర్వకంగా ఈనెల 26 న ఎంవీపీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఇంతవరకూ ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఎవరు ఫిర్యాదు చేసినా విచారణ చేపట్టాలి ఫోన్ లో తనను చంపేస్తాము, నరికేస్తాము అని దుర్భాషలాడారు. నాకు ఫోన్ చేసిన వ్యక్తులు ఉత్తరాంధ్ర వ్యక్తులు కాదు ఇటువంటి విష సంస్కృతి నేను ఎప్పుడు చూడలేదు.. ప్రశాంతంగా ఉన్న విశాఖ సైకో పాల నలో గంజాయి వనంలా మారిందన్నారు. సైకో పాలనలో విశాఖలో సుమారు 50 మర్డర్లు జరిగాయని, రౌడి షీటర్లు మరణిస్తే కత్తులు పట్టుకుని ర్యాలీలు చేయడం చూస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో ప్రజా ప్రతినిధులు కుటుంబాని కే రక్షణ లేదు పోలీస్ కమిషనర్ ఎఫ్.ఐ. ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై కేసులు లేకపోయినా బైండ్ ఓవర్ కేసులు పెడుతున్నారని చెప్పాము నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని కమిషనర్ చెప్పారని తెలిపారు బెదిరింపు ఫోన్ కాల్స్ వంటి విషయాన్ని పార్టీ లకు అతీతంగా ఖండించాలి మరో 2నెలల్లో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.

17వ సూర్య
పార్వతీపురం

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలి

**పార్వతీపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ ఆదేశించారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించాలని అన్నారు. విద్యార్థుల మరణాలు, విద్య, వసతి గృహ నిర్వహణ తదితర అంశాలపై గిరిమిత్ర సమావేశ మందిరంలో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ అనారోగ్యానికి గురయ్యే విద్యార్థులకు ఇళ్లకు పంపరాదని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, కాలానుగుణంగా వైద్య పరీక్షలు జరగాలని ఆయన ఆదేశించారు. వైద్య అధికారులు, సిబ్బందితో సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి ఎస్ ఓ పి (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్) విధిగా పాటించాలని ఆయన చెప్పారు. వసతి గృహంలో విద్యార్థుల ఆరోగ్యం, చదువులకు వసతి గృహ సంక్షేమ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు బాధ్యత వహించాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆహార పానీయాలు పరిశుభ్రంగా ఉండాలని, వంట చేసే పరిసరాల పరిశుభ్రత పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఆహార తయారీలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని ఆయన పేర్కొన్నారు. చదువు విషయంలోనూ దృష్టి సారించాలన్నారు. వసతి గృహ విద్యార్థులు దేశంలో




నిర్వహించే విద్య ఉద్యోగ పోటీ పరీక్షలలో రాణించాలని అందుకు తగిన తర్ఫీదు ఇవ్వడంలో ఆసక్తి ఉండాలని ఆయన అన్నారు. మంచి మార్గదర్శకం వహించాలని ఆయన సూచించారు. స్టడీ అవర్స్ నిర్వహించడంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలు, అనంతరం వచ్చే పాలిటెక్నిక్, గురుకులాలు తదితర పరీక్షలు గూర్చి తెలియజేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి ఎం రుక్మాంగధరావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 16కు జాతీయ లోక్ అదాలత్ వాయిదా

**పార్వతీపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్ మార్చి 16వ తేదీకి వాయిదా పడిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదర రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగాల్సి ఉందని అయితే శివరాత్రి కారణంగా వాయిదా వేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ మేరకు హై కోర్టు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. ఈ మార్పును ప్రజలు గమనించి మార్చి 16వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## వైద్య ఆరోగ్య శాఖ
# స్పందనకు 10 వినతులు




**పార్వతీపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** వైద్య ఆరోగ్య శాఖ ఉద్యో గుల స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమానికి 10 వినతులు అందా యని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బాగాది జగన్నాథ రావు తెలిపా రు. వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల జీతాలు, ఆర్థిక అంశాల పట్ల మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పది మంది ఉద్యోగులు జీతభత్యాలు, జిపిఎఫ్ తదితర ఆర్థికపరమైన అంశాలు పెండింగ్ లో ఉన్నాయని త్వరగా పరిష్కరించాలని కోరారు. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్పందిస్తూ త్వరగా పరిష్కరించుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# జీపు బోల్తా పడిన ఘటనలో సుమారు 25 మందికి గాయాలు

**మక్కువ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని దబ్బగెడ్డ పంచాయతీలోగల విజయరామపురం గ్రామానికి చెందిన గిరిజనులు ప్రయానిస్తున్న, జీపు బోల్తా పడిన ఘటనలో సుమారుగా 25 మంది గిరిజనులు గాయాల పాలయ్యారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం విజయరామపురం గ్రామం నుండి మంగళవారం సాలూరు మండలంలోని కొదమ గ్రామానికి, సుమారు 40 మంది గిరిజనులు వెళ్లారు. కొదమ నుండి విజయరాంపురం వస్తుండగా మార్గమధ్యంలో సాలూరు మండలం మోనంగి గ్రామం వద్ద జీపు అదుపుతప్పి బోల్తా పడింది. ఈఘటనలో సుమారు 25 మంది గాయాలు పాలయ్యారు. వెంటనే గిరిజనులు 108కు సమాచారం అందించారు. 108 వచ్చేలోపు గాయపడిన పలువురిని ఆటోల్లో, ద్విచక్ర వాహనాల్లో 108లో ఆసుపత్రికి తరలించారు. విజయరామపురం గ్రామానికి చెందిన సుబ్బారావు, మోహన్, శ్రీదేవి తీవ్రగాయాల పాలవ్వడంతో మెరుగైన చికిత్స కోసం 108లో సాలూరు సిహెచ్ సీ కు తరలించారు.



## 3న పల్స్ పోలియో
## కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**మక్కువ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 3 న ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యంపిడివో పి దేవకుమార్ అన్నారు. మంగళవా రం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైద్యాధికారులు, యం ఈ ఓ 1, అంగన్వాడీ సూపర్వైజర్ల్తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పల్స్ పోలియోపై గ్రామాల్లో విస్తృత స్థాయి ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామాల్లో దండోరా వేయించడంతో పాటు పాఠశాల లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ, సచివాలయం తదితర ప్రదేశాల్లో పోస్టర్లు, బ్యానర్లు పెట్టాలని ఆయన ఆదేశించారు. 5 సంవత్స రాలలోపు వయస్సు గల పిల్లలు ప్రతీ ఒక్కరికీ మార్చి 3 వ తేదీన రెండు పోలియో చుక్కలు వేయాలని ఆయన అన్నారు. మూడవ తేదీన పోలియో చుక్కలు వేసుకోలేని వారికి 4,5 తేదీల్లో ఇంటింటికీ సందర్శించి వేయాలని ఆయన చెప్పారు. శత శాతం పోలియో చుక్కలు వేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## క్రియాశీలక సభ్యులను కలిసిన
# ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి



**మక్కువ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మక్కువ మండలంలోని శంబర గ్రామానికి చెందిన తీళ్ల పోలినాయుడుని, బంగారువలస గ్రామానికి చెందిన మత్స భాస్కరరావుని, వెంకటభైరపురం గ్రామానికి చెందిన దాకేటి పరమ హంసని, తెలుగుదేశం పార్టీ సాలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి మంగళవారం వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజులు చాలా ముఖ్యమైనవని, మన పార్టీని బలోపేతం చేసుకుంటూ, అహర్నిశలు శ్రమించి చంద్రబాబు నాయుడును సీయం చేసి ప్రజలకు మంచి భవిష్యత్ యివ్వాల్సిన అవసరం మనందరికీ ఎంతైనా ఉందని, భేషజాలకు పోకుండా గెలుపే లక్ష్యంగా వెళ్లాలని, మండల పార్టీ అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు, బొంగు వాసుదేవనాయుడు, మల్లేశ్వరరావు, చింతల తవిటినాయుడు, అక్కెన తిరుపతిరావు, గొంగాడ భూషణ్, రౌతు రామారావు మొదలగు నాయకులతో కలసి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, గె లుపుకోసం ప్రతీ ఒక్కరినీ సహకరించమని కోరారు.

# అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం



**పాలకొండ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** పాలకొండ పట్టణంలోని అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్ధమని వైసీపీ నేతలు, కౌన్సిలర్లు సవాల్ విసిరారు. మంగళవారం ప్రైవేటు కళ్యాణ మండపంలో వైసీపీ నేత లు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమెల్సీలపై అసత్యఆరోపణలు చేస్తున్న తెదేపాతో అభివృద్ధిపై చర్చలకు సిద్ధమన్నారు. డంపింగ్ యార్డు సమస్యతోపాటు, అభివృద్ధి కార్యక్ర మాలపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఏమి అభివృద్ధి చేశారో మాకు చూపించాలని ప్రశ్నించారు. భవిష్యత్ లో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామన్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఇన్‌చార్జ్ హోదాలో జయకృష్ణ పాలకొండ పట్టణాభివృద్ధికి ఏమి నిధులు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఇటువంటి నేతలు ఇప్పుడు అహర్నిశలు శ్రమిస్తూ గడప గడప కార్యక్రమం తో ప్రతి వార్డుకు కొదవలేనన్ని నిధులను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ రాధాకుమారి, వైస్ ఛైర్మన్లు పల్లా ప్రతాప్, హనుమంతు, కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, కిల్లారి మోహనరావు, కొంచడ అరుణ్, నీలాపు శ్రీనివాస రావు, పల్ల భాను, కైలాస్, పాల్గొన్నారు.

సూర్య
విజయనగరం

# సమస్యలు తక్షణ పరిష్కారాన్ని కోరుతూ ఎపిటిఎఫ్ ధర్నా విజయవంతం చేయాలి

## ఎపిటిఎఫ్ నాయకులు జె సి రాజు



**బొబ్బిలి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఎపిటిఎఫ్ చేపట్టిన ధర్నా ను విజయవంతం చేయాలని సంబంధిత నాయకులు జె సి రాజు తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తమ ప్రధాన డిమాండ్స్ అయిన 20 కోట్ల పాతబకాయిలు తక్షణమే విడుదల, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి, సీపీఎస్ రద్దు, పాత పింఛను విధానం అమలు, 117 జి ఓ రద్దు, ఉద్యోగ ,ఉపాధ్యాయలపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని కోరుతూ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 29 వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్లు టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు తెలియచేసారు. ఫెడరేషన్ మంగళ వారం స్థానిక ఎన్జీవో హెూమ్ నందు ధర్నా గోడ పత్రికలను విడుదల చేసి ప్రదర్శించారు. తమ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ఉద్యోగులు, పింఛను దారులు కార్మికులు హాజరు కావాలని ఆయన కోరారు సమావేశంలో నాయకులు ప్రవీణ్ కుమార్ ,ఎస్ ఎల్లయ్య,జి. లక్ష్మణ రావు, కె శ్రీను, ఎం. చిన్నారావు ,మోహన్ రావు, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బలిజిపేట రహదారిపై వేగ నిరోధకాలు ఏర్పాటు చెయ్యండి



**బొబ్బిలి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** బొబ్బిలి-బలిజిపేట ప్రధాన రహదారిపై గత రెండు రోజుల నుండి తెల్లని గీతలు వేస్తున్నారు మంచిదే. ఈ గీతలతో పాటూ ఈ రహదారిపై వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్లు) ఏర్పాటు చెయ్యడం చాలా అవసరం, ఎందుకంటే ఈ రహదారిని ఆనుకొని ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు ఉన్నాయి. ఈ రహదారి ప్రారంభం అయిన కోర్టు కూడలి నుండి అమ్మి గారి కోనేటి గట్టు వరకూ ఎలాంటి వేగ నిరోధకాలు లేకపోవడం వలన వాహన దారులు చాలా వేగంగా వాహనాలు నడుపుతున్నారు. దీనివలన ప్రమాదాలు జరిగేందుకు చాలా అవకాశం ఉంది. ముఖ్యంగా యువత రాత్రి సమయాల్లో చాలా వేగంగా వాహనాలు నడుపుతున్నారు. వీరిని అడిగేవారు లేరు. ఇంతకు ముందు రాణి మల్లమ్మ దేవి పార్కు దగ్గర ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు, అదృష్టం కొద్దీ ప్రాణాపాయం తప్పింది. ప్రమాదాలు జరిగిన తర్వాత కంటే ముందే నివారణ చర్యలు తీసుకోవడం మంచిది. అధికారులకి, పాలకులకి నా యొక్క విజ్ఞప్తి. ఈ రహదారిపై తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం కూడలి, వేణుగోపాల స్వామి వారి గుడి కూడలి, జెండా మహల్ కూడలి, చిన్న బజార్ రామ మందిరం కూడలి, చైతన్య పాఠశాల (వేప చెట్టు) కూడలి, దిబ్బ వీధి ( అరకాల రామ మందిరం) కూడలి, అమ్మిగారి కోనేటి గట్టు కూడలి. ఆయా ప్రదేశాలలో తప్పని సరిగా వేగిన నిరోధకాలు ఏర్పాటు చెయ్యవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దయచేసి ఆ దిశగా పాలకులు, అధికారులు ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నామని లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు ఆకుల దామోదర్ తెలిపారు

# క్రికెటర్ హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణ చెప్పాలి

## : బేబీ నాయనా



**బొబ్బిలి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** టీం ఇండియా టెస్ట్ స్పెషలిస్ట్ హనుమవిహారి గారిని రాజకీయ ఒత్తిడిల కారణంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారు ఆంధ్ర రంజి కెప్టెన్సీ బాధ్యతల నుండి వైదొలగించడం అన్యాయమని బొబ్బిలి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబీ నాయనా) తెలిపారు.ఈ మేరకు మంగళవారం బొబ్బిలి కోటలో మాట్లాడుతూ క్రికెట్ టీంలో 17వ స్థానంలో వున్న వైకాపా నేత కుమారుడిని తెలుగు తేజం,టీం ఇండియా టెస్ట్ స్పెషలిష్ట్ హనుమ విహారి మందలించాడనే కారణంతో అతన్ని ఆంధ్రా రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలగేలా ఒత్తిడి చేయడం అన్యాయమని అన్నారు. తనకు జరిగిన అన్యాయానికి మనస్తాపం చెందిన హనుమవిహారి. ఇకపై తాను ఆంధ్ర టీంకు ఆడను అని సోషల్ మీడియా ఫ్లాట్ ఫాం ఎక్స్ లో పోస్ట్ చేశారు. దీనిపై టీం మేట్స్ అందరూ స్పందిస్తూ విహారీ తప్పేమీ లేదని డ్రస్సింగ్ రూంలో జరిగిన చిన్న విషయంపై కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగేలా చేయడం బాధాకరం అని అన్నారు.చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు తామందరం అక్కడే ఉన్నామని,సపోర్ట్ స్టాఫ్ కూడా అక్కడే ఉందని చెప్పారు.ఆ మాటలు కేవలం చాలా సాధారణంగా జరిగేవేనని, క్రికెట్ టీం సభ్యులందరూ ఇదే విషయంపై ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ కు ఒక మెమొరాండం సమర్పించారు.విహారీని కెప్టన్ గా కొనసాగించాలని బేబీ నాయనా కోరారు. ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో క్రీడా వ్యవస్థను నీరు కారుస్తున్నారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో చేసింది ఏమీ లేదని దీనిపై యువతలో వ్యతిరేఖత ఎక్కువ అయ్యింది.రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఆడదాం-ఆంధ్ర పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేసింది.నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చారు అందులోనూ కూడా అవినీతే జరిగిందని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠను దిగజార్చుతున్నది.మేటి క్రీడాకారులను పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తుంది. పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచారు. అలాగే మేటి క్రీడాకారుడు అయిన విహారినీ పొరుగు రాష్ట్రానికి వెళ్లే విధంగా అనుచిత చర్యలను చేపడుతుందన్నారు. హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణలు చెప్పి అతనికి తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిస్తూ రాజకీయ జోక్యం రాష్ట్ర క్రీడాకారుల భవిష్యత్తుకు చెడు పరిణామాల సంకేతం అని ఇటువంటి చెడు సంస్కృతి పునరావృతం కాకూడదని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది.

# మంచినీటి కులాయిల మరమ్మత్తులు

## నీటితో పాఠశాల అంగన్వాడీ విద్యార్థుల ఇబ్బందులు



**వంగర, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని మెట్ట మగ్గూరు గ్రామంలో పాడైన కుళాయిల కారణంగా వ్యర్థంగా నీరు బయటకు పోవటం వల్ల పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు,అంగన్వాడీ కేంద్రానికి సెంటర్ ను ఉన్నటు వంటి మంచినీటి కుళాయి పాడై య్యింది.కుళాయి పాడవ్వటం వల్ల వస్తున్న నీరు బయటకు పోవటంవల్ల కులాయి ద్వారా వచ్చిన నీరు ద్వారా పాఠశాల ఆవరణ అంతా పూర్తిగా బురద మయం కావటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది లు పడుతున్నారు.పాఠశాలకు వస్తున్నప్పుడు,పాఠశాల విడిచిపెట్టినపుడు బురద నేల మీద నుండి వెళ్ళటం తప్పటం లేదు. అంతే కాకుండా పక్కనే ఉన్నటు వంటి అంగన్వాడీ సెంటర్ ఆవరణ అంతా ఈ కుళాయి నీరుతో నిండి పోతుండటంతో, అంగన్వాడీ సెంటర్‌కు వెల్లే చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తదితర పిల్లలు అంతమంది నానా ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నేళ్ళుగా ఈ కుళాయి మద్యలో నుండి నీరు బయటకు పోవటం వల్ల నిత్యం ఇటు పాఠశాల విద్యార్థులు, అటు అంగన్వాడీ పిల్లులు ఎన్నో ఇబ్బం దులను పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కానీ, ఎవ్వరూ పట్టించు కోవటం లేదని విద్యార్థుల తల్లితండ్రులు, చిన్న పిల్లల తల్లి తండ్రు లు మం డిపడుతున్నారు. ఇలాంటి బాదలు విద్యార్థులు, చిన్నపిల్లలు పడుతున్న ఇబ్బందులు పట్టిం చుకోరానని ఆందోళన వ్యక్తం చేస్తూ ద్వజ మెత్తారు. పాఠశాలలో సుమారుగా 38 మంది వరకూవిద్యా ర్థులు, అంగన్వాడీ సెంటర్ పిల్లల పడు తున్న పాట్లును వెంటనే దృష్టిలో పెట్టుకొని అవసర మైన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఏం చేస్తారో,ఎప్పుడు చేసింది వేచి చూడవలసిందే మరి.

## నారాయణపట్నంలో అగ్ని బాధితులకు

# యువకులు ఆర్థిక సహాయం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని మొయిద నారా యణపట్నం గ్రామంలో మంగళవారం సంభవించిన అగ్నిప్రమాదంలో రెండు పూరి పాకలు దగ్ధమయ్యాయి. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కల్లంలో పతివాడ సత్యంకు చెందిన రెండు పశువుల పాకలున్నాయి. ఒక పాకలో అదే గ్రామానికి చెందిన గీత కార్మికు డు రమేష్ కుటుంబం నివసిస్తోంది. సోమవారం రాత్రి 11 గంటల సమ యంలో ఆ పాకలకు నిప్పు అంటుకుంది. దీంతో అందులో ఉన్న ఒక ఆవు, నాలుగు మేకలు సజీవ దహనం అయ్యాయి. అలాగే సమీపంలో ఉన్న గడ్డి వాము కాలిపోయింది. పక్క పాకలో నివసిస్తున్న సత్యంకు చెందిన రూ 30 వేలు నగదు కూడా కాలి బూడిదయ్యింది. ప్రమాదం పట్ల స్పందించిన గ్రామ ప్రజలు రూ 50 వేలు సేకరించి, బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అట్టాడ కృష్ణ, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకుడు ధవళ లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:–** మండలంలోని సాగర పంచాయతీ అడపవలస జిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ మంగళవారం ఉపాధ్యాయుడు బస్కిబారికి లల్లు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ దంపతులకు అందజేసి ఘనంగా ఆ పాఠశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ విద్యార్థులకు ఎంతో సేవలందించి కిరి విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని చెప్పారు. పదవి విరమణ తర్వాత వారి కుటుంబ సమేతంగా శేష జీవితాన్ని హాయిగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాపరావు, రమేష్, నూకరాజు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాటు సారా పులుపు ధ్వంసం



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 27, మేజర్న్యూస్:** – మండలంలో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దులోనున్న రాయపాడు గ్రామంలో మంగళవారం రైడింగ్ నిర్వహించి,ఆ గ్రామంలో నాటు సారా తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన 3200 లీటర్ల పులుపును పోలీసులు ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్ , ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పాడువా పోలీసులు పాల్గొన్నారు.

## మేము సిద్ధం మా బూతు సిద్ధం

### కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొర్లె



**లావేరు, ఫిబ్రవరి 27, మేజర్న్యూస్:** స్థానిక మండలంలో ఏర్పాటు చేసిన మేమి సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గొర్ల కిరణ్ కుమార్ హాజరయ్యారు ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న మేము సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఆయన పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మేము సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్ష పార్టీలకు సవాలు విసురుతున్నట్టు తెలిపారు మేము చేస్తున్న సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని ధీమ వ్యక్తం చేశారు అదేవిధంగా రాబోయే ఎన్నికలకు వైసీపీ కార్యకర్తలు పని చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమానికి రణస్థలం ఎచ్చర్ల జీసేగడం మండల నాయకులు కార్యకర్తలు హాజరడం జరిగింది

## నేడు భువనేశ్వరి మండలానికి రాక

**జి మాడుగుల,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి నేడు మండలంలో పర్యటించనున్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో బాగంగా ఈ పర్యటన కొనసాగుతున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో ఆయన అరెస్ట్ ను తట్టుకో లేక గుండె ఆగి మృతి చెందిన కుటుంబాలకు ఆమె పరామర్శించనున్నారు. మండలంలో నటరాజ టైలర్ గా సుపరిచితుడు అయిన అనుసురి రాజారావు టైలర్, లువ్వ సింగిపంచాయతీ చిట్టం పుట్టు గ్రామానికి చెందిన కొరాబు లక్ష్మణ్ రావు కుటుంబానికి ఆమె నేడు పరామర్శించనున్నరు. బువనమ్మ మన్యం పర్యటన విజయవంతం చేయడానికి తెలుగు తమ్ముళ్లు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆత్మస్థైర్యంతో పరీక్షల్లో హాజరుకండి

### జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వినోద్ బాబు

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 27, మేజర్న్యూస్:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మస్థైర్యంతో హాజరై పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వినోద్ బాబు సూచించారు. స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫేయిర్వెల్ డే ఫంక్షన్ నిర్వహించారు. విద్యార్థులు గిరిజన సంప్రదాయమైన దింసా నృత్యాలను ప్రదర్శించడంతో పాటు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పరీక్షలు అంటే విద్యార్థులకు కొంత భయం ఉండడం వాస్తవమేనని అయితే విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలన్నారు. మరి కొద్ది రోజుల్లో పరీక్షలు ప్రారంభం కానుండడంతో విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేయకుండా బాగా ప్రిపేర్ అవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ టర్నింగ్ పాయింట్ లాంటిదని, ఇక్కడ బాగా చదివి ఉత్తీర్ణులై మంచి మార్కులు



సంపాదిస్తే భవిష్యత్తులో ఉన్నత చదువులు చదవడానికి, ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు. దీన్ని గమనించి విద్యార్థులు ఉన్న కొద్ది రోజుల్లో జాగ్రత్తగా చదివి మంచి మార్కులతో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, కళాశాల హెచ్ డబ్ల్యు ఓ పలాసి రవికుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేము సిద్ధం మాబూత్ సిద్ధం

### గెలుపే లక్ష్యంగాపార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం



**గరుగుబిల్లి ,ఫిబ్రవరి 27 ,మేజర్న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మంగళగిరిలో మంగళవారం జరిగిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కీలక సమావేశానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఉరిటి రామా రావు తదితరులు తరలివెళ్లారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ లు గ్రామ సచివాలయ కన్వీనర్లు తదితరులతో సమావేశం నిర్వ హించారు. ఈసమావేశంలో గెలుపే లక్ష్యంగా ఎన్ని కల్లో అనుసరిం చాల్సిన వ్యూహంపై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. మండల వైకాపా కన్వీనర్ రామారావు తోపాటు బాణాల సురేష్ తదితరులు మేముసిద్ధం... మాబూత్ సిద్ధం కీలక సమావేశంకు హాజర య్యారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికీ రక్ష

### 315 మందికి వైద్య సేవలు



**కొత్తవలస,ఫిబ్రవరి 27 మేజర్న్యూస్:**హెచ్చి వియ్యంపేట పరిధిలో గల నిమ్మళపాలెం సచివాలయం పరిధిలో గల అప్పన్నపాలెం పంచాయతీ లో జగనన్న సురక్ష మెగా వైద్య శిభిరం సర్పంచ్ కోన దేముడు, సెక్రటరీ అప్పారావు ఆధ్వర్యంలో 315 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారి డా "ఇ. గోపాలకృష్ణ తెలిపారు. జగనన్న సురక్ష శిభిరం లో బీపీ, షుగర్, హెచ్. బి., యూరిన్ టెస్ట్, మలేరియా, డెంగీ, టీబీ స్పూటమ్ టెస్ట్ చేసి అందరికి ఉచితంగా మందులు అందజేశారు. శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులు డా " జ్యోతి ప్రియాంక 72 మందికి కళ్ళు తనిఖీ చేసి 12 మందికి కంటి ఆపరేషన్ స్ కి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఆర్థోపెడిక్స్ డాక్టర్ జి. రవి తేజ 57 మందికి తనిఖీ చేసి ఇద్దరినీ కేజీహెచ్ కి రిఫర్ చేసారు. స్త్రీ వైద్య నిపుణులు కె. జ్యోతిర్మయి 44 మందికి తనిఖీ చేయగా నలుగుర్ని ఎస్. కోట ఏరియా ఆసుపత్రి కి రిఫర్ చేసినట్లు తెలిపారు.జనరల్ ఒపీ 94 మందికి డా " గోపాలకృష్ణ తనిఖీ చేసినట్లు తెలిపారు.జగనన్న సురక్ష క్యాంపు లో అప్పన్న పాలెం, దత్తి, ధన్నినపేట, జిందాల్ వర్కర్స్ కి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిమ్మళపాలెం వై. సి. పి. నాయకులు కె. శ్రీనివాసరావు,ఆతవ రమేష్, పి. నాగేశ్వరావు, బి. అప్పలనాయుడు, పీహెచ్సి సిబ్బంది, సచివాలయం సిబ్బంది,వాలంటీర్స్ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం సిబ్బందికి తక్షణమే జీతాలు విడుదల చెయ్యాలి

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు



**పాడేరు: ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ :**అల్లూరి జిల్లా రంపచోడవరం, పాడేరు డివిజన్ లో రైతు భరోసా కేంద్రలా ధ్వారా ధాన్యం మరియు రాగులు కొనుగోలు చేసిన టెక్నికల్ అసిస్టెంట్ లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ గారు తక్షణమే జీతాలు విడుదల చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు డిమాండ్ చేశారు ,2023 డిసెంబర్ నుంచి 2024 జనవరి వరకు రెండు నెలల కాల పరిమితిలో పని చేసిన సిబ్బందికి విధులు ముగిసిన వేతనాలు విడుదల కాక పోవటం ఆశ్చర్యకరమైన అంశమని అయన అన్నారు, తమకు జీతాలను ప్రభుత్వం ఇంకా విడుదల చెయ్యలేదని సివిల్ సప్లై టెక్నికల్ అసిస్టెంట్ లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లు తనకు పిర్యాదు చేసారని తెలిపారు, గతం లో పనిచేసిన జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ విడుదల చేసిన ఉద్యోగా నోటిఫికేషన్ ధ్వారా జిల్లా లోని 103 మంది గిరిజన యువత వారి యొక్క విద్యార్హత ధ్వారా టెక్నికల్ అసిస్టెంట్ లు గా డేటా ఎంట్రీ ఆపరేటర్ లు గా ఎంపికయ్యారని అన్నారు, కాగా రెండు నెలలు విధులు ముగిసిన వేతనాలు విడుదల చెయ్యటంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గారు,సివిల్ సప్లై డి ఏం గారు ఎందుకు మీన మేసాలు లెక్క బేడుతున్నారని అయన ప్రశ్నించారు, ఉద్యోగం పేరు తో గిరిజన నిరుద్యోగ యువత ను ఈ విధంగా వాడుకుని జీతాలు ఇవ్వక పోవటం సమాంజసం కాదని, తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి జాయింట్ కలెక్టర్ ధ్వారా రైతు భరోసా కేంద్రాల్లో పని చేసిన టెక్నికల్ అసిస్టెంట్ లు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు జీతాలు విడుదల చేసి న్యాయం చెయ్యాలన్నారు,అన్నీ జిల్లా ల్లో ఇప్పటికే పని చేసిన సిబ్బందికి జీతాలు విడుదల అవ్వగా, అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఎందుకు ఉద్యోగులకు జీతాలు విడుదల చెయ్యటం లేదని ప్రశ్నించారు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తక్షణమే స్పందించి గిరిజన నిరుద్యోగ యువత సమస్య పరిష్కరించాలని కోరారు, లేనిచో ఆ యొక్క సిబ్బంది తో కలిసి జిల్లా కలెక్టరెట్ వద్ద ఆందోళన కార్యక్రమం చెయ్యడానికి సిద్ధం గా వున్నామనీ అన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు కనీస వసతులు కల్పించండి

## జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట ఆదేశాలు

**పాడేరు,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ :**పోలింగ్ కేంద్రాలకు విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు వంటి కనీస వసతులను సమకూర్చాలని జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట ఆదేశించారు. పాడేరు నియోజక వర్గం తాహశీల్దారులు, సెక్టర్ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఉన్న సౌకర్యాలపై కచ్చితమైన సమాచారం అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ సిబ్బంది రవాణాకు అవసరమైన బస్సులు, జీపులకు ప్రతి పాదనలు ఇచ్చారని, ఆయా రూట్లలో బస్సులు జీపులు వెళ్లడానికి అనుకూలంగా ఉన్నది లేనిది పరిశీలించాలని సూచించారు. పోలింగ్ అధికారులకు, సబ్బందికి స్పష్టమైన వెలుతురు ఉండే విధంగా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని స్పష్టం చేసారు. మరుగుదొడ్లు లేక పోతే కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టడానికి నిధులు విడుదల చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రూ.20 వేల వ్యయంతో మరుగుదొడ్లునిర్మించాలన్నారు.ముందుగా రూ.10 వేలు అడ్వాన్సు ఇస్తామని, నిర్మాణం పూర్తయిన తరువాత మరో రూ.10 వేలు



విడుదల చేస్తామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పైకప్పులు సక్రమంగా లేక పోతే మరమ్మతులు చేయడానికి నిధులు ఇస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు గ్రౌండ్ ఫ్లోర్ లో మాత్రమే ఉండాలని స్పష్టం చేసారు. పోలింగ్ కేంద్రాలకు రెండు వందల మీటర్ల దూరంలో పొలిటికల్ పార్టీల కార్యాలయాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, పాడేరు నియోజక వర్గంలోని తాహశీల్దారులు, సెక్టర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలి

## కె వీ విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం

## ఏపీ శాసన సభాపతి : తమ్మినేని సీతారాం



విశాఖపట్నం ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్: ప్రతి పిల్లల్లో కూడా ఒక చక్కని ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ మన్నారు. శ్రీకాకుళం కేంద్రీయ విద్యాలయంకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు వివిధ విభాగాలలో చక్కని ప్రతిభను కనబరిచిన వారికి ఆయన బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పార్లమెంట్ సభ్యుడు కింజరా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వాళ్లకున్న ప్రతిభను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు. చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కె.వి విద్యాలయ ఉపాధ్యాయులకు, పిల్లల తల్లిదండ్రులకు రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు నారా భువనేశ్వరి పాడేరు రాక

## పాడేరు తెదేపా ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి

**పాడేరు,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ :**నిజం గెలవాలి... నిజమే గెలవాలి అనే కార్యక్రమం లో బాగంగా నేడు బుధవారం పాడేరు నియోజకవర్గం లో పర్యటించబోతున్నారని ,మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ గిడ్డి. ఈశ్వరి అన్నారు. మాజీ ముజ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అక్రమ కేసు పెట్టి జైలు కి పంపినప్పుడు కార్యకర్తలు మనోవేదనకు గురై మృతి చెందారు. వారి కుటుంబం సభ్యులకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడానికి, ఆర్థి కంగా ఆదుకోవడానికి వస్తున్నారని అన్నారు.కార్యకర్తలు, సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు , మాజీ జడ్ పి టి సి లు , ప్రజా సంఘాలు, నియోజకవర్గ ప్రజ లందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

# ప్రధానోపాధ్యాయులతో సమావేశం

**గుర్ల, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో నేడు ప్రధానోపాధ్యాయులతో మండల విద్యాశాఖ అధికారి ఒకటి రెండు సమావేశం అయ్యారు వచ్చే నెల 2 న విద్యాశాఖ మంత్రి ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ రానున్న సందర్భంగా పలు అంశాలపై అమలతీరు సిబ్బంది డైరీలతో పాటు విద్యార్థులు నోటు పుస్తకాలు తనిఖీలను పట్టాలని ఎంఈఓ లు సూచించారు సంబంధిత రికార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు

## పద్మనాభం తహాశీల్దారు,ఉప తహాశీల్దారు బదిలీ

**పద్మనాభం,ఫిబ్రవరి27,మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల తహాశీల్దారుగా పనిచేసిన కె.బంగారురాజును పెందుర్తి మండల తహాశీల్దారు గాను, అలాగే పద్మనాభంలో ఉప తహాశీల్దారుగా పనిచేసిన కిషోర్ ను విశాఖపట్నం దక్షిణకు రానున్న అసెంబ్లీ ఎన్నికల నియమావళి అనుసరించి బదిలీ చేసినట్లు జిల్లా ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని అధికారులు తెలిపారు.అయితే పెందుర్తి తహాశీల్దారుగా పనిచేసిన ఎన్ వెంకట్రావును పద్మనాభం తహాశీల్దారు గాను, అలాగే ఎన్ హెచ్ 16 శాఖ నుండి రామలక్ష్మిని పద్మనాభం ఉప తహాసదీల్దారు గాను బదిలీ చేసినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## కొత్త బ్యాంకింగ్ హెడ్ ఎగ్జిక్యూటివ్

# వైస్ చైర్‌ను ప్రకటించిన సిటీ



**విశాఖపట్నం,ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** సిటీ తమ నూతన బ్యాంకింగ్ హెడ్ సిటీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్ నియామకాన్ని చేపట్టినట్టు వెల్లడించింది. విశ్వాస్ (“విస్”) రాఘవన్ సిటీకి బ్యాంకింగ్ హెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌గా చేరనున్నారు. అతను ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడి, కార్పొరేట్ మరియు వాణిజ్య బ్యాంకింగ్‌కు బాధ్యత వహిస్తారు. సిటీ యొక్క ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌గా, సంస్థ-విస్తృత వ్యూహాన్ని రూపొందించడంలో దానిని ముందుకు నడిపించడంలో విస్ సహాయం చేయడం తో పాటుగా కీలకమైన వ్యూహాత్మక కార్యక్రమాలలో సహాయం చేయనున్నారు. ఆయన ఈ బాధ్యతలకు ముందు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ హెడ్‌గా జె.పీ. మోర్గాన్ లో వున్నారు. తమ వెల్త్ వ్యాపారాన్ని నిర్వహించడానికి మెర్రిల్ లించ్ నుండి సిటీలో ఆండీ సీగ్ చేరుతున్నట్లు తాము ప్రకటించినట్లుగానే, విస్ ను సిటీకి స్వాగతించడం తమ సంస్థకు అత్యుత్తమ ప్రతిభను ఆకర్షించడంలో మా నిరంతర సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందనీ ఆ సంస్థ ప్రతినిధి తెలిపారుఐదు ప్రధాన వ్యాపారాలలో ఒకదానిని నడిపించడానికి విస్ మరొక ముఖ్యమైన, వ్యూహాత్మక నియామకం అన్నారు. అతను అద్భుతమైన కెరీర్‌ను కలిగి ఉన్నారనీ, బలమైన పోటీదారు నుండి సిటీలో చేరాలనే అతని నిర్ణయం సిటీలో వున్న అవకాశాలను గురించి తెలియజేస్తుందన్నారు. బ్యాంక్ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి తాము చేస్తున్న కృషికి గుర్తింపుగా చెప్పవచ్చునని అన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులైజేషన్

# ప్రక్రియ వేగవంతం చేయండి

## గ్రీవెన్స్ లో ఇచ్చిన సమస్యలు పరిష్కరించండి

## -గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం డిమాండ్.



**పాడేరు,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ :**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి మరియు డైరెక్టర్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల గ్రీవెన్స్ లో గిరిజన ప్రాంతంలో వైద్యారోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శెట్టి. నాగరాజు మరియు సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు అధికారులకు విన్నవిస్తూ కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియను వేగవంతం చేయాలని, జనవరి నెలలో ఇవ్వాల్సిన జీతాన్ని ఇప్పటివరకు ఇవ్వలేదనీ వెంటనే జీతం చెల్లించాలని, 100 శాతం గ్రాస్ సేలరీ కాంట్రాక్ట్ ఉద్యోగులకు తక్షణమే అమలు చేయాలని, తాత్కాలిక బదిలీలకు సరైన విధానం పాటించాలని, ఉద్యోగి సేవలు ఎక్కువ అవసరమైన చోట కాకుండా ఉద్యోగికి ఇష్టమైన చోట తాత్కాలిక బదిలీలు చేపడుతున్నారని, దీనివలన ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో వైద్య ఆరోగ్య సేవలు సరిగా అందడం లేదని, నిజమైన కష్టాల్లో ఇబ్బందుల్లో ఉన్న ఉద్యోగులకు మాత్రం తాత్కాలిక బదిలీలు చేపట్టడం లేదని, పి హెచ్ సి లో జనాభా ఎక్కువగా ఉన్న చోట సిబ్బందిని అదనంగా నియమించాలని ,కాంట్రాక్ట్ ఉద్యోగులకు ట్రాన్స్ఫర్స్ అవకాశం కల్పించాలని, గిరిజన ప్రాంతంలోని ఏఎన్ఎంలకు ప్రమోషన్లు కల్పించాలని, పని ఒత్తిడి తగ్గించాలని, ఏఎన్ఎం ల కు రావలసిన ఇంక్రిమెంట్స్ , ఇతర ఎలవెన్స్ లను మంజూరయ్యేలాగా చూడాలని , రెండవ ఏఎన్ఎం లకు 100 శాతం గ్రాస్ సెలరీ ఇస్తూ ఎన్ఆర్హెచ్ఎం నుండి కాంట్రాక్ట్ బేసిక్ లో మార్చాలని, రెండవ ఏ ఎన్ ఎం లకు శాశ్వత ఉద్యోగుల మాదిరిగానే అన్ని అవకాశాలు , సదుపాయాలు కల్పించాలని, గిరిజన ప్రాంత ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా ఎఫ్ ఆర్ ఎస్ పద్ధతిని తొలగించాలని, వాయిదా పడిన ఆశ వర్కర్ల నియమికాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల కోసం పెట్టిన మొట్టమొదటి గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎటువంటి రిసీవ్డ్ కాఫీలు గాని రిజిస్ట్రేషన్ రిసిప్స్ గాని ఇవ్వకపోవడం తో గ్రీవెన్స్ లో పాల్గొన్న ఉద్యోగుల్లో కార్యక్రమా నిర్వహణ తీరుపై నిరాశ వ్యక్తం అయింది.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే.లక్ష్మణ్ రావు, రమేష్, బాలు, వై వి రమణ, గోవింద్,శంకర్ రావు, మత్య లింగం నాయుడు, భూపతి తదితరులు పాల్గొన్నారు

# నెల్లిమర్ల ఎమ్మెల్యే సీటు బిసిలకు కేటాయించాలి

## జనసేన అధినేత పునరాలోచించాలి

## -జనసేన నేతలు పతివాడ కృష్ణవేణి,పతివాడ అచ్చెమ్ నాయుడు

**విజయనగరం బ్యూరో ఫిబ్రవరి 27,మేజర్‌న్యూస్** :విజయనగరం జిల్లాలోని నెల్లిమర్ల నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ ను బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నెల్లిమరజనసేన పార్టీ బీసీ నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు విజయనగరంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఉత్తరాంధ్రలో బీసీలకు సమూచిత స్థానం కల్పించాలని, నెల్లిమర్ల నియోజకవర్గంలో గెలిచే అభ్యర్థికే టికెట్ కేటాయించాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలియజేస్తామని మండల నాయకులు పతివాడ కృష్ణవేణి పతివాడ అచ్చంనాయుడు అన్నారు.. 1983 నుంచి భోగాపురం నియోజకవర్గంలో బీసీలకే కేటాయిస్తున్నారని, గతంలో ప్రజారాజ్యం,వైసిపి, జనసేన ఓసీలకు సీటు కేటాయించి ఓటమి పాలు అయ్యారని అన్నారు.. గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని పునర్ ఆలోచించాలని హితవు పలికారు.. గెలిచే సీటును చేజేతులా ఓసీలకు కట్టబెట్టడాన్ని ఖండించారు. పవన్ కళ్యాణ్



మరోసారి ఆలోచించి ప్రకటన చేయాలని అన్నారు.. ఈ మీడియా సమావేశంలో నెల్లిమర్ల,డెంకాడ మండల నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు. 20 శాతం కూడా ఓటు బ్యాంకు లేని ఓసి వర్గానికి చెందిన లోకం మాధవికి టికెట్ ఇవ్వటం పై అంతృప్తి వ్యక్తం చేసారు. పవన్ కళ్యాణ్ టికెట్ మార్చకపోతే నెల్లిమర్లలో లోకం మాధవిఓటమి పాలవ్వటం ఖాయమన్నారు.

# సూర్య శ్రీకాకుళం

## స్వేచ్ఛగా జీవించాలంటే.. నిజాయితీపరులకు ఓటు వేద్దాం

### లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** స్వేచ్ఛగా జీవించాలంటే.. ఓటు వేద్దాం అని లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీకాకుళం నగరం నందు స్థానిక బాపూజీ కళామందిర్ లో సిటిజన్ ఫర్ డెమొక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు వేద్దాం అనే నినాదంతో రాష్ట్రస్థాయి కళాజాత బృందం తో ఓటర్ల చైతన్యం కార్యక్రమంలో అతిథిగా పాల్గొని రవికుమార్ మాట్లాడారు. పౌరులు స్వేచ్ఛగా జీవించాలంటే మంచి పాలకులను ఎన్నుకోవాలని, ధన రాజకీయాలకు స్వస్తి పలికి, ఆదర్శవంతమైన నాయకులను ఎన్నుకోవాలని.. మంచి వ్యక్తిని ఎన్నుకోవాలి అంటే మనకున్న ఒకే ఒక అవకాశం, 5 ఏళ్లకు ఒకసారి వచ్చే అవకాశం ఓటు ద్వారా మాత్రమే. ప్రతి ఒక్కరము ఓటు వేద్దాం మంచి వ్యక్తులను గెలిపించుకుందామని పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ప్రతినిధులు నటుకుల మోహన్, డాక్టర్ బాడన దేవభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 3న పల్స్ పోలియో

### - విస్తృత ప్రచారం నిర్వహించండి
### - జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా బి మీనాక్షి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** పల్స్ పోలియో కార్యక్రమాన్ని మార్చి 3న నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ రూపొందించిన వాల్ పోస్టర్లు, బ్యానర్లును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి మంగళవారం ఆవిష్కరించారు. పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అందుకు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మార్చి 3వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అన్ని శాఖలు సమన్వయం పాటించి పల్స్ పోలియో విజయవంతం చేయాలని, తద్వారా పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. ఈ పోస్టర్, కరపత్రాలు, బ్యానరు ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఈశ్వరి, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, వెంకటేశ్వర్లు, సూర్య కళ, మోహిని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్




**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసుల పాత్ర కీలకమైనదని కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ అన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ అవ గాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సెక్టార్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధుల్లో చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్, హ్యాండ్ బుక్‌లను క్షుణ్ణంగా చదవాలని కోరారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ ను సందర్శించాలని, వారి పరిధిలోని పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి వసతుల విషయమై లోటు పాట్లు ఉంటే వెంటనే తమ దృష్టికి తెచ్చి, వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని చెప్పారు. శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు అన్ని అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు, నోడల్ అధికారులైన ఎం.కిరణ్ కుమార్, కే.శేషగిరి రావు ఎన్.బాలాజీలు ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్‌కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారు లకు అవగాహన కల్పించారు. అదనపు ఎస్పీ ప్రేమ కాజల్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, డి.ఎ స్.పి విజయ్ కుమార్, 30 మండలాల నుంచి సెక్టార్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి వెంకటస్వామికి రెండు ఉన్నత జోతిష పురష్కారాలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విశ్వజోతిష విజ్ఞాన సంస్థ మరియు మహర్షి జోతిష పరిశోధన సంస్థ విద్యా కేంద్రం చెన్నై వారు సంయుక్తంగా నిర్వహించిన జోతిష స్నాతకోత్సవ సభలో జోతిష పట్టబద్రుల పట్టాల ను అందుకొన్న డా? మంత్రి వెంకటస్వామి. 2024 ఫిబ్రవరి24 నుండి ఫిబ్రవరి 27వరకు తమిళనాడు మహర్షి ఆస్ట్రోలజీ రీచెర్చ్ మరియు ఎడ్యుకేషనల్ సెంటర్ వారు నిర్వహించిన జోతిష స్నాతకోత్సవ సభలో ఫిబ్రవరి 25న డా? మంత్రి వెంకట స్వామి ముఖ్య అతిథిగాను మరియు వక్తగా పాల్గొని జోతిదార్ సమృతి అవార్డు (జ్యోతిధార్ సమృతి అవార్డు 2024)ను కైవశం చేసుకొన్నారు. 26వ తేదీన జరిగిన స్నాతకోత్సవ సభలో జోతిష పట్టబద్రుని పట్టాను (అమెరికన్ హానరరీ డాక్టరేట్ (హానరీస్ కాసా అవార్డు) డా. మంత్రి వెంకట స్వామికి ఆస్ట్రాలజీ అండ్ జమాలజీలో జోతిష కృష్ణమూర్తి (కె.పి) పద్ధతి, వైద్య జోతిషం, రత్న శాస్త్ర, మరియు సంఖ్యా సాముద్రికా శాస్రాలలో ప్రాముఖ్యత సంతరించుకొన్న వ్యక్తిగా సన్మానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ధర్మగురు డాక్టర్ యమ్.యస్. రావత్ (ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబస్సాడోర్ ,డా .పి ఎ మొగుంతన్ మురళీ (బ్రాండ్ అంబస్సాడోర్,3. జ్యోతష్ ఆచార్య తేజకర్ పందెయ్ ప్యానెల్ హెడ్ అఫ్, డిప్యూటీ కమీషనర్ ఎన్ఫోరసెమెంట్ డైరెక్టర్, ప్రాఫ్. కె.హరితరన్ ప్రాఫ్ . కె. ఎస్. కృష్ణ మూర్తి (కృష్ణ మూర్తి పద్దదాటి). డా ఎ సి రవిచద్రాన్ స్టేట్ చైర్మన్, తమిళ్నాడు,జ్యోతిష్ ఆచార్య (తేజకర్ పండే, ధర్మ ఆచార్య డా . ఆల్క శర్మ అసోసియేట్ డైరెక్టర్.

# హడ్డుబంగి రోడ్డు నుండి కుంటిభద్ర రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు

### వైసీపీ నేత లోతుగెడ్డ చొరవతో మండల పరిషత్ నిధులు మంజూరు



**కొత్తూరు, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** కుంటిభద్ర గ్రామస్తుల పదేళ్ల నరక యాతన కు కొంత మేర తాత్కాలిక ఉపశమనం లభించింది. పాలకొండ -హడ్డుబంగి రోడ్డునుండి కుంటిభద్ర రోడ్డు గత పది సంవత్సరాలు నుండి పాడై పోయి గోతులు మయం గా తయారైంది. వైసీపీ నేత లోతుగెడ్డ తులసీవర ప్రసాదరావు చొరవతో తాత్కాలిక మారామత్తుల కోసం నిధులు మంజూరు చేయడం తో సర్పంచి ప్రతినిధి ఆగతముడి రంజిత్, యంపిటిసి ప్రతినిధి నాగేశ్వరరావు తాత్కాలిక పనులు చేపట్టారు. ఈ రోడ్డు పనులు చేపట్టడంతో గ్రామస్తులు పడుతున్ననరకయాతనకు కొంతమేర తాత్కాలిక ఉపశమనం కలిగినట్లైంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయం లో అప్పటి పాలకులు నిధులు మంజూరు చేయక పోవడంతో రోడ్ పునర్నిర్మా ణం జరగలేదు. అప్పటి నుండి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న తెలుగు దేశం పార్టీలో పట్టించుకొనే వారు కన్పించలేదు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్న గ్రామం వైసీపీ లోనికి వెళ్లిన గ్రామస్తులకు మెండిచెయ్యి దక్కింది. 2019 ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన రెడ్డి శాంతి కి మద్దత్తు ఇస్తామని, ఐతే గ్రామానికి రోడ్డు కోసం నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని నిబంధన పెట్టారు. గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ నేటికీ నెరవేరలేదు. గడపడప కార్యక్రమంలో సచివాలయానికి మంజూరు చేసిన నిధులతో గ్రామానికి సిసి రోడ్డు నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికార్లు రూపొందించిన ప్రతిపాదనలు ఎమ్మెల్యే ఆమోదించకుండా తిరస్కరించిందని కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి ఆగతముడి రంజిత్, యంపిటిసి ప్రతినిధి నాగేశ్వరరావు వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తే సచివాలయంకు మంజూరు చేసే నిధులు మురిగిపోయే ప్రమాదం ఉందని వారన్నారు.

## ఆక్రమణకు గురైన జగనన్న లేఅవుట్లపై తక్షణమే విచారణ జరిపించాలి

### - సీపీఐ డిమాండ్

**అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** అనకాపల్లి మండలం సంపతిపురం గ్రామ సర్వే నంబర్ 2/2 లో ఆక్రమణకు గురైన జగనన్న లేఅవుట్లపై తక్షణమే విచారణ జరిపించాలని సిపిఐ డిమాండ్ చేసింది. మంగళవారం ఆక్రమణలకు గురైన సంపతిపురం జగనన్న లేఅవుట్ ను అనకాపల్లి సిపిఐ పార్టీ నాయకులు పరిశీలించారు. అనకాపల్లి మండలం సంపతిపురంలో జగనన్న కాలనీలో ఇల్లు స్థలాల అమ్మకాలపై సరైన విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులము అని చెప్పుకుంటూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అమ్మకాలు జరుపుతున్న అధికార పార్టీ నాయకులు పై చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని అన్నారు.ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో కొండ ప్రాంతాన్ని తవ్వి గ్రావెల్ అమ్మకాలు జరపడంతో పాటు చదును చేసిన స్థలాలను లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఇళ్ల స్థలాలుగా మార్చి అమ్మకాలు జరుపుతున్నారని, ఇవన్నీ తెలిసిన రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నట్టు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే ఉద్యమ కార్యాచరణ చేపడతామని



హెచ్చరించారు. ఈ కార్యక్రంలో సిపిఐ నాయకులు వియ్యపురాజు, నరాలశెట్టి సత్యనారాయణ, మత్తుర్తి సూరిబాబు, బర్నికాన సాయి, ఒమ్మి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## విలేజ్ లో హెచ్ఐవి ఎయిడ్స్ పై కళ బృందం వారిచే అవగాహన కార్యక్రమం



చోడవరవ, ఫిబ్రవరి 27, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ ,రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ, తాడేపల్లి , గుంటూరు వారి అంగీకరించు ఆధ్వర్యంలో ఆదేశానుసారము జిల్లాలో ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణా విభాగము ద్వారా కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా ప్రదర్శనలు చేయుటకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణా విభాగము వారి ఆదేశాల మేరుకు ఫిబ్రవరి 16వ తేదీ నుండి విశాఖపట్నం జిల్లాలో రెండు కళాజాత బృందాలతో హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పై , రక్తదానం, సుఖ వ్యాధుల పై , హెచ్.ఐ.వి సోకిన తల్లి నుండి బిడ్డకు సంక్రమణ సంరక్షణ , హెచ్.ఐ.వి / ఎయిడ్స్ చట్టం 2017, మందులు ,1097 ఈ విషయాలపై వీధి నాటకముల ద్వారా ప్రజలకు అందరిలో అవగాహన కారక్రమములు జిల్లాలో నిర్దేశించిన ప్రాంతాలలో / గ్రామాల లోప్రదర్శించడం జరుగుతుందిఈ కార్యక్ర మములో భాగంగా ఈ రోజు అనగా తేదీ 26-02-2024 న చోడవరం మండలం వెంకన్నపాలెం విలేజ్ లో ఆధ్వర్యంలో కళాజాత బృందం వారిచే వీధి నాటకం ప్రదర్శన ద్వారా హైచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రక్తదానం పై అవగాహనా, సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, కండోమ్ యొక్క ఉపయోగము, %×జుజ% కౌన్సిలింగ్ కేంద్రాల గురించి, క్షయ వ్యాధి గూర్చి, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులు పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో ఏవిధంగా జీవించాలి క్లుప్తంగా వివరించడం జరిగింది . ఈ కార్యక్రమములో పాల్గొన్నావారు . స్టాఫ్ గారు పీర్ కౌన్సిలర్ వరలక్ష్మి గారు . ఆధ్వర్యంలో జరిగింది

## ఎన్నికల విధుల్లో మినహాయింపులు

భీమునిపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: ఆరు నెలల లోపు పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు ఎన్నికల విధుల నుంచి మినహాయిస్తూ ఇత్తర్వులు వెలువడ్డాయని పి.ఆర్.టి.యూ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి పి.రాజేంద్రప్రసాద్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2024 నుంచి ఆరు నెలల లోపు పదవీ విరమణ చేస్తున్న వారికి ఈ మినహాయిపు వర్తిస్తుందని అన్నారు. ఎస్ ఐ స్థాయి పోలీసు లను స్వంత జిల్లాలో బాధ్యతల్లో ఉంచారాదని ఈ ఇత్తర్వులలో పేర్కొన్నారని అన్నారు. కాగా ఉపాధ్యాయుల విషయంలో కొన్ని మినహాయింపులు ఇవ్వాలని అధికారులను కోరామని అన్నారు. అవివాహిత మహిళలు వితంతు మహిళలను ఎన్నికల బాధ్యతల నుంచి మినహాయించాలని కోరామని అన్నారు. సమీప నియోజకవర్గాలలోనే నియమించాలని వినతి పత్రం అందించామని వర్మ తెలిపారు.

## కొత్త కాంపాక్ట్ ఎస్యువిని ప్రకటించిన స్కోడా

విశాఫట్నం, ఫిబ్రవరి 27, మేజర్న్యూస్: భారతదేశంలో మార్కెట్ ను మరింత విస్తరించేందుకు, మరింత మంది వినియోగదారులకు చేరువ అయ్యేందుకు స్కోడా ఆటో ఇండియా ప్రణాళికలు రూపొందించిందని అందులో భాగంగా స్కోడా ఆటో ఇండియా ఒక కొత్త కాంపాక్ట్ ఎస్ యు వి కోసం ప్రణాళికలను సిద్ధం చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇది 2025 ప్రథమార్థంలో భారతదేశంలో ప్రారంభం అవుతుందని ఇది కంపెనీ యొక్క మూడో మేడ్-ఇండియా ఉత్పత్తిని కొత్త కారు కుషాక్ స్లావియా వంటి ఎం క్యూ బి ఎ ఓ ఇన్ ప్లాట్ఫారమ్పై ఇది ఆధారపడి ఉంటుందన్నారు ఈ కొత్త లాంచ్, స్కోడా ఆటో ఇండియా 2026 నాటికి ఒక్క ఏడాదిలో 100,000 అమ్మకాలను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు

## ఘనంగా ఆంజనేయస్వామి తీర్థ మహోత్సవం



బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో మంగళవారం ఆంజనేయస్వామి తీర్థం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఉదయం ముగ్గుల పోటీలు, మధ్యాహ్నం జిల్లాస్థాయి ఎడ్ల పందాలు నిర్వహించారు. సాయంత్రం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ తీర్థానికి చుట్టుపక్క గ్రామ ప్రజలందరూ తరలివచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యలో ఇంటర్నేషనల్ బక్లారియేట్ సిలబస్



భీమునిపట్నం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యలో ఇంటర్నేషనల్ బక్లారియేట్ సిలబస్ ను ప్రారంభించుటకు పాఠశాలల సంసిద్ధతను పరిశీలించుటకు ఐ.బి. సంస్థ ప్రతినిధులు ఆల్డో, మైకేల్ లు విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం నందలి ప్రభుత్వ డైట్ మరియు పిఎన్ఎమ్ ప్రాథమిక పాఠశాల, రెండవ వార్డు ప్రాథమికోన్నత పాఠశాల, పిఎన్ఎం ఉన్నత పాఠశాలను సందర్శించి పలు అంశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఎల్. చంద్రకళ మాట్లాడుతూ పాఠశాల విద్య బలోపేతం చేయుటకు చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ ఇంగ్లీష్ మీడియం నిర్వహణ, టోఫెల్ తరగతుల నిర్వహణ, ఉపాధ్యాయ కెపాసిటీ బిల్డింగ్ కొరకు ఉపాధ్యాయులకు ఇస్తున్న పలు వృత్తింతర శిక్షణ కార్యక్రమాలు గురించి తెలియపరిచారు. ఐ.బి. ప్రతినిధులు డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ మరియు అధ్యాపకులను పలు ప్రశ్నలు అడిగి వివిధ బోధన తీరుతెన్నులను ఆకలింపు చేసుకున్నారు. డైట్ చాత్రోపాధ్యాయులను ఇంటర్వ్యూ చేస్తూ వారి యొక్క అభిప్రాయాలను, విద్యపై వారి ఆలోచనలను రికార్డు చేసుకున్నారు. విద్యాశాఖ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి వివిధ విద్యా కార్యక్రమాలు, విద్యార్ధి ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన అమలు తీరు, తదితర అంశాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పాఠశాలలో అమలను ఈ సెంటరు నుండే పర్యవేక్షించే తీరును పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్. సి. ఇ. ఆర్. టి. ప్రొఫెసర్ కేశిరాజు శ్రీనివాస్, సమగ్ర శిక్ష ఏ.సి.పి. బి. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారిని శివరాణి, డిప్యూటీ విద్యాశాఖ అధికారి ఏ. గౌరీ శంకర్ రావు, డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు



విశాఖపట్నం, ఫిబ్రవరి 27. పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి అన్నీ ఏర్పాట్లు చేయాలని విశాఖపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తెలిపారు.మంగళవారం సాయంత్రం దేవస్థానంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వివిధ ప్రభుత్వ విభాగాలు అధికారులు ముఖ్యంగా పోలీస్,రెవిన్యూ,అగ్నిమాపక శాఖ, జీవీఎంసీ,వైద్య ఆరోగ్యశాఖ తోపాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మార్చి ఒకటి నుండి తొమ్మిదో తేదీ వరకు ఉత్సవాలు జరుగుతున్నందున ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్కును క్లియర్ చేయాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఉత్సవాల రోజుల్లో అగ్నిమాపక శాఖ ఒక శకటాన్ని ఆలయం వద్ద ఉంచాలని చెప్పారు. మార్చి 1న రాట ఉత్సవం, 7న తొలేళ్లు, 8న మహాశివరాత్రి వేడుకలు,9న తొమ్మిదిన వార్షిక జాతర జరుగుతున్నందున జీవీఎంసీ పారిశుధ్య విభాగం ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు.రెవిన్యూ,విద్యుత్ విభాగాల అధికారులు,సిబ్బంది అన్ని అంశంలోనూ సహకరించాలని ముఖ్యంగా భక్తులు ఇటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని క్యూ లైన్లు సౌకర్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం సకల చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో పాటు దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ మరియు ఫెస్టివల్ ఆఫీసర్ కె.శిరీష ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేఖర్ బాబు ధర్మకర్తల మండలి చైర్మన్ నాయని మల్లిబాబు మరియు ధర్మకర్తలు పాల్గొన్నారు.

## పంటలుపరిశీలించిన శాస్త్రవేత్తలు

గరుగుబిల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్: గరుగుబిల్లి మండలం తోటపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని నందివానివలస గ్రామంలో మరడాన అప్పలనా యుడు పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్న పలు పంటలను మంగళవారం శాస్త్ర వేత్తలు పరిశీలించారు. ఈ మేరకు శాస్త్రవేత్తలు మానస సరోజినిలు పంటలను క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ పర్యవేక్షణలో నిరంతర ఆదాయం వచ్చే ఏటీఎం మోడల్ గురించి 365 రోజులు భూమిని పచ్చదనంగా ఉంచి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అప్పలనాయుడు వివరించారు. రైతుకు ఒక ఎకరంలో వచ్చే ఆదాయం కంటే రెట్టింపు నాలుగు రెట్లు ఆదాయం వచ్చేలా వ్యవ సాయం చేసే విధానం శాస్త్రవేత్తలు పరిశీలన చేశారు

# ఉపాధి ఉద్యోగుల సమ్మె నోటీసు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం జిల్లా కలెక్టర్ కు సోమవారం సమ్మె నోటీసులు ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే రాష్ట్ర ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వై వి రమణ, ఇతర ఉద్యోగులు తెలియజేసిన వివరాల ప్రకారం డిస్ట్రిక్ట్ సెలెక్ట్ కమిటీ ద్వారా రిజర్వేషన్ పద్ధతిలో ఉద్యోగాల్లో చేరిన తమకు తగిన స్థాయిలో వేతనాలు అందడం లేదని, అన్ని విషయాల్లోనూ తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగనందువలన తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని, ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ వారు కనీస స్థాయిలో కూడా స్పందించడం లేదని వీరు వాపోయారు. తమ డిమాండ్ల సాధనకు సమ్మె ఒకటే పరిష్కారమని అందుకు గాను సోమవారం జిల్లా కలెక్టర్కు, డ్వామా పిడి కి, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండలాల అభివృద్ధి అధికారులకు సమ్మె నోటీసులను అందజేయడం జరిగిందన్నారు. పిఆర్సి వర్తింపు, ఉద్యోగులను గ్రేడులుగా వర్గీకరణ, వేతనాల పెంపు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను ఎఫ్ టి యి గా మార్చడం వంటి డిమాండ్లతో ఈ నోటీసులు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కు కూడా నోటీసు అందజేయడం జరిగిందని వారం రోజుల్లోగా తమ డిమాండ్లు పరిష్కరించినట్లయితే సమ్మె ఒక్కటే తమకు మార్గమని వారు అందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, సుజాత, బివి రమణమూర్తి, వెంకటరమణ, అరుణ, ఎస్ సుబ్రహ్మణ్యం, ఎన్ రామకృష్ణ, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ తోనే ప్రజా సంక్షేమం

### మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం గ్రామంలో ఎన్నికల శంఖరావం కార్యక్రమంలో భాగంగా మాజీ శాసన సభ్యులు, నరసన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి పర్యటించి తెలుగుదేశం జనసేన పార్టీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు నాయకత్వం అవశ్యమని ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కార్యకర్తలతో కలిసి మేనిఫెస్టోలో గల సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రతి ఇంట అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య రక్ష జగనన్న సురక్ష

### ఎంపీపీ అరంగి మురళీధర్

**నరసన్నపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం చెన్నాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన నరసన్నపేట మండల అధ్యక్షులు ఆరంగి మురళీధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న సురక్ష అని గ్రామంలోనే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం రాష్ట్ర చరిత్రలోనే జగనన్న తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పుని ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రతినిధి చింతు రామారావు, సర్పంచ్ ప్రతినిధి కొంకేన నరసింహమూర్తి, ఎంపీటీసీలు రువ్వ వాసు, నేతింటి రాజేశ్వరరావు, వైద్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టణ సుందరీకరణలో భాగంగా

### ప్రధాన రహదారి డివైడర్ లో మొక్కలు నాటిన సర్పంచ్ శంకర్



**నరసన్నపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణ సుందరీక రణలో భాగంగా ప్రధాన రహదారి విస్తరణ సెంటర్ లైటింగ్ ఏర్పాటు ఇటీవల నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం డివైడర్ మధ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటిన సర్పంచ్ బురల్లి శంకర్ మాట్లాడుతూ నరసన్నపేట పట్టణ సుందరీకరణకు పంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని దీనిలో భాగం గా ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీనివల్ల కాలుష్య నియంత్రణతో పాటుపచ్చదనం పెరుగుతుందని, పుష్కలమైన ఆక్సిజన్ అందు తుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వా ర్డు మెంబర్ గనగళ్ల వెంకట శ్రీనివాస్, ముద్దాడ అప్పలనాయుడు, గ్రామపం చా యతీ కార్యదర్శి సవర చిన్నారావు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### విశాఖ-బరంపురం పాసింజర్‌కు

# రైల్వే శాఖ ఆమోదం

### - పలాస మెమూను పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు
### - హర్షం వ్యక్తం చేసిన ఎంపీ రామ్మోహన్ నాయుడు



**నరసన్నపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న విశాఖ పట్నం-బరంపురం రైలుకు ఆశాఖ అధికారులు ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు విశాఖ-పలాస మధ్య నడుస్తున్న రైలు నంబర్ 08531/08532 (58531/58532) మెమూను ఇచ్ఛాపురం-బరంపురం వరకు కొనసాగిస్తున్నట్లు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తూర్పుకోస్తా రైల్వే జీఎం మనోజ్ శర్మ, ఖుర్దా రోడ్ డీఆర్ఎం హెచ్ఎం బజ్వా, ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రైలు పొడిగింపుపై రైల్వే మంత్రి అశ్విన్ శ్రీవైష్ణవ్, వివిధ రైల్వే బోర్డు, డివిజన్ సమావేశాల్లో అధికారులను కలిసి, వినతిపత్రాలు అందించినట్లు గుర్తు చేశారు. ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో జిల్లాకు చెందిన ఉద్యోగులు, చిరు వ్యాపారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆకాంక్షించారు. దీనికి సహకరించిన రైల్వే ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్బీఐ సేవా కేంద్రాల వినియోగం పెరగాలి

### డిజీఎం దేవీలాల్ మెహ్రా



**రామభద్రపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ఖాతాదారుల సేవల్లో ఎస్బీఐ నిరంతరం ముందజలో ఉంటూ వారి శ్రేయస్సుకు పెద్దపీట వేస్తున్నామని ఎస్బీఐ డిజీఎం ఎఫ్ఐ దేవీలాల్ మెహ్రా తెలిపారు. మంగళవారం స్థానిక ఖాతాదారుల సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సత్వర సేవల కొరకు ఈ కేంద్రాలు ఉపకరిస్తాయన్నారు. వీటిని వినియోగించుకొని సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు.ఇక్కడ అన్ని రకాల డిపాజిట్, విత్ డ్రా,ప్రభుత్వ భీమా పథకాలు,ఆరీ, అకౌంట్ ఓపెనింగ్ వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. అతి భారీగా ఉందని తెలిపారు. కేవలం సాలుకి సుమారు రూ 450 చెల్లిస్తే ప్రమాద మరణ భీమా,సాధారణ మరణ భీమా గా చెరో 2 లక్షలు నామినీకి వస్తుందన్నారు. అలాగే పెన్షన్ పథకం కూడా బహుళ ప్రయోజనకరం అన్నారు.అనంతరం స్థానిక ఎస్బీఐ బ్రాంచ్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు జారీ చేశారు.బ్రాంచ్ మేనేజర్,సిబ్బంది సమన్వయం తో కృషి చేసి బ్యాంక్ పురోభి వృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐ మేనేజర్ కళ్యాణ్ తేజస్వి,స్థానిక బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్, సిఎస్పీ సత్యారావు పట్నాయక్,సబ్ కే వో సునంద తదితరులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనులను పరిశీలించిన రాష్ట్ర బృందం



**నరసన్నపేట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేశవానిపేట ఎంపీ యూపీ పాఠశాలను రాష్ట్ర నాడు-నేడు పనుల పరిశీలన బృందం పరిశీలించింది. పాఠశాలలో నిర్వహించిన నాడు - నేడు రెండు విడతలలో చేపట్టిన పనులను రాష్ట్ర అబ్జర్వర్ ఎన్. నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలోని బృందము పరిశీలించి, పనుల నిర్వహణ తీరుపై అధికారులను ప్రశ్నించి సమాధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాడు నేడు పనుల అనంతరము అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. పనులకు సంబంధించి అన్ని రకాల రికార్డులను పరిశీలించి పనులు నిర్వహించిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## 10వ తరగతి విద్యార్థులకు
# ఉచితంగా బస్సు ప్రయాణం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లాలో గల 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మార్చి 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు వారి స్వస్థలము నుండి పరీక్ష జరుగు పరీక్షా కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ. విజయ్ కుమార్ తెలియజేశారు. విద్యార్థులు పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో తమ యొక్క హాల్ టికెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఈ అవకాశం పరీక్షలు జరిగిన రోజుల్లో మాత్రమే అనుమతించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని పరీక్షలకు సకాలంలో హాజరై ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని ఆశించారు.

## ఏఎల్‌పురంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



గొలుగొండ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: గొలుగొండ మండలం ఏఎల్‌పురం మేజర్ పంచాయతీలో గ్రామ సర్పంచ్, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. పేరుకుపోయిన చెత్తను జేసిబి సాయంతో తొలగింప జేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీని పరిశుభ్రం గా ఉంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనికి ప్రజలు కూడా సహకరిం చాలని కోరారు. ప్రభుత్వం అందించిన డస్ట్ బిన్‌లలో మాత్రమే చెత్తను వేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామాన్ని పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చింతల బుల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో ముమ్మరంగా సామాజిక తనిఖీలు



మాకవరపాలెం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. మాకవరపాలెం మం డలంలో 2022-23 ఏడాదిలో జరిగిన పనులపై సామాజిక తనిఖీలు చేప ట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో జగనన్న కాలనీ ల్లో పునాదుల తవ్వకాలకు మంజూరు చేసిన ఉపాధి నిధులపై తనిఖీలు చేశారు. తనికి బృందం సభ్యులు లబ్ధిదారులకు నగదు అందినది లేనిదీ తెలుసుకున్నారు.

## అద్దె భవనాలులో అంగన్వాడి కేంద్రాలు

రామభద్రపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: మండలంలో పాలుఅంగ న్వాడి కేంద్రలు అద్దెపనాల్లోములగడముతో పిల్లలు అవస్థలు పడుతున్నారని చాలీచాలని భవనాలు అద్దెకు తీసుకుని కేంద్ర నడపడంతో ఏటువంటి సౌకర్యం లేవని పిల్లలకు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు మండలంలో 64 కేంద్రాలు ఉండగా వాటిలో 36 కేంద్రాల్లో ఉన్నాయి దీంతో భవనాన్ని యాజమాన్యం భవనాల కాల్ చేయమని ఒత్తిడి తేమనతో పలు సమస్యలతో నిర్వాహకులు చాలా సమస్యలతో ఎదుర్కొంటున్నారు ఈ కేంద్రం కు సాశ్వత భవనాలు నిర్మించాలని ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోవడం ఇట్ల మామిడిపల్లి సర్పంచ్ లంక పైడిరాజు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి వివరణ కోరగా ఈ కేంద్రాలకు భవనాలుకు శాశ్వత భవనాలు నిర్మించడానికి నాడు నేడు కింద ప్రతిపాద నలు పంపించామని మంజూరైన వెంటనే భావన నిర్మిస్తామని అని తెలిపారు స్థల సేకరణ కు కొన్ని భవనాలు మంజూరైన భవనాల ప్రారంభం కావడం లేదని అని తెలిపారు.

## 6 లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే అక్రమ నిర్మాణాలతో
# అనారోగ్యాల పాలవుతున్న గ్రామస్తులు

రామభద్రపురం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: 6లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కొరకు సబ్బవరం నుంచి రాయపూర్ వరకు హెచ్ జీ ఇన్ ఫ్రా ఇంజనీరింగ్ కంపెనీ వారు నిర్మాణాలు చేస్తున్నారు. వీరు మండల పరిధిలోని కొండకెంగువ పంచాయతీ ఆవాస గ్రామం జుమ్మువలస వద్ద బేస్ క్యాంప్ ఏర్పాటు కోసం 2 ఏళ్ల కిందట స్థానిక పంచాయతీ అనుమతికి ధరకాస్తు చేసుకొని కేవలం బేస్ క్యాంప్ కార్యాలయానికి మాత్రమే అనుమతులు పొంది యున్నారు. ప్రస్తుత సర్పంచ్ కంచుపల్లి సుజాత అప్పటి అనుమతులు పంచాయతీ పాలకవర్గం తీర్మానం మేరకు మంజూరు చేశారు. అయితే ఈ కంపెనీ వారు తీసుకున్న అనుమతులు అధిగమించి కాలుష్య కారక మైన క్వారీలు,పెట్రోల్ బంకులు మరియు ఇతరత్రా అనధికార యంత్రాలు ఏర్పాటు చేసుకొని వీటితో రాత్రి పగలు పనులు చేయడం వలన నిత్యం దుమ్ము,దూలి వ్యాప్తి చెంది గ్రామస్తులు తీవ్ర అనారోగ్యాల పాలవుతుం డడంతో గ్రామస్తులు సర్పంచును అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ తీర్మానం మేరకు అనుమతిం చిన నిర్మాణాలు ఉంచి మిగతా నిర్మాణాలను తొలగించి గ్రామస్తుల ఆరో గ్యాలు కాపాడాలని కోరుతూ స్థానిక ఎస్ఐ జ్ఞానప్రసాద్ కు సర్పంచ్ సుజాత ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామని, గ్రామాభివృద్ధికి సహాయ పడతామని నమ్మించి అనధికార నిర్మాణాలు చేపట్టా రనీ దీనివలన ప్రజలకు అనేక ఇబ్బందులు వస్తున్నాయని అనారోగ్య సమస్య లు పెరుగుతున్నాయని ఆవేదన చెందారు. ఎస్ఐ మాట్లాడుతూ సర్పంచ్, గ్రామస్తుల పిర్యాదు మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ తప్పని సరి

చీపురుపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: కార్మికులను వినియోగిస్తున్న సంస్థలన్నీ తప్పని సరిగా ఈనెల 29 లోగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సహాయ కార్మిక శాఖ అధికారి బి కొండలరావు తెలిపా రు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కార్మికుల సేవలను వినియోగిస్తున్న వ్యాపార సంస్థలు, కాంట్రాక్టర్లు, దుకాణ యజమా నులు, అంతర్ రాష్ట్ర కార్మికులను వినియోగిస్తున్న యజమానులం తా ఇంటి గ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇప్పటికే రిజి స్ట్రేషన్ చే యించుకున్న వారు రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. కార్మి క శాఖ రిజిస్ట్రేషన్ చట్టం 2015 ప్రకారం అన్ని కార్మిక చట్టాలు ఒకే చట్టం పరిధి లోకి వస్తున్నాయన్నారు. సంస్థల యాజమాన్యాలు దగ్గరలోని మీసేవ కేంద్రా ల సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని కోరారు.

## ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలను సందర్శించిన విద్యార్థులు

గొలుగొండ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: గొలుగొండ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులం విద్యార్థులకు వృత్తి విద్య శిక్షణలో భాగంగా సర్వ శిక్ష అభియాన్ స్కిల్ ట్రీ కన్సల్టెన్సీ ద్వారా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ట్రైనర్ ప్రత్యక్షంగా బోధించిన అనుభవాలతో ఉత్తమ అభ్యసనం ద్వారా అందించ చ్చునని పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.వి.రమణ తెలిపారు. మంగళవారం 9వ తరగతి ఐటి-ఐటీఈఎస్ విద్యార్థులు నర్సీప ట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. పాలిటెక్నిక్ కాలేజ్ నందు కంప్యూటర్ ల్యాబ్ లో కంప్యూటర్ యొక్క ఉపయోగాలు, వాటి పనితీరు గురించి వివరించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా బోధన చేయడం ఉత్తమ ఫలితాలు ఇస్తుందని వృత్తి విద్యా




శిక్షకులు చెప్పడం జరిగింది. దీని ద్వారా పిల్లలకు పూర్తి అవగాహన కలుగుతుందని వీరు తెలియజేశారు.

## 460 మందికి ఆరోగ్య పరీక్షలు



పూసపాటిరేగ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొనాడ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ఆరోగ్య పరీక్షలు మంగళవారం జరిగాయి. ఈ శిబిరానికి మొత్తం 460 మంది ఆరోగ్య పరీక్షలను చేయించుకోగా అధికమంది రక్త పోటు, చక్కెర వ్యాధి, గుండె సంబంధిత పరీక్షలు అధిక మంది చేయించుకున్నారు. ఇందులో ఆరుగురిని విజయనగరం ఘోష ఆస్పత్రికి రిఫర్ చేశారు. మరి కొంతమందిని అనిల్ నీరుకొండ మిడి కవర్ ఆస్పత్రికి తరలించారు. పి హెచ్ సి వైద్యాధికారి రాజేష్ వర్మ తో పాటు నలుగురు నిష్ణాతులైన వైద్యాధికారులు శిబిరానికి వచ్చిన రోగులకు ఆరోగ్య తనిఖీలను నిర్మించారు. ఈ కార్యక్రమంలో దాడిశెట్టి త్రినాధ రావు తో పాటు ఆరోగ్య సిబ్బంది నానమ్మ, ఉమాపతి, ఆర్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీల జెసీఎస్ గా వలిరెడ్డి శ్రీనివాస నాయుడు

చీపురుపల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: నియోజకవర్గం జేసీఎస్ బూత్ కమిటీల ఇంచార్జి గా వలిరెడ్డి శ్రీనివాస నాయుడుని వైసీపీ నాయకులు నియమించారు. ఈ సందర్భంగా వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఎంతో కీలకం అయిన నియోజకవర్గం జేసీఎస్ బూత్ కమిటీల ఇంచార్జిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ బెల్లాన



చంద్రశేఖర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు లకు కృతజ్ఞతలు తెలియజేసారు. చీపురుపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాల నాయ కులు తో కలిసి పటిష్టవంతమైన బూత్ కమిటీలు వేసి, ఈ బూత్ కమిటీల ద్వారా రాబోయే ఎన్నికల్లో నిర్మాణా త్మక పాత్ర పోషిస్తాయని, గ్రామాల్లో ఈ బూత్ కమిటీ ల ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తామని తెలిపారు.

# కాపులకు టిక్కెట్లు ఇచ్చే పార్టీలనే గెలిపిస్తాం

## - కాపునాడు జే ఏ సి నేతలు



**విశాఫట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా కాపు నాడు ఆధ్వర్యంలో కాపు ఉద్యమ జే ఏ సి రౌండ్ టేబుల్ సమావేశం మంగళ వారం మేఘాలయ హెూటల్ లో జరిగింది. ఈ సందర్భంగా జే ఏ సీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. కాపు నాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్ మాట్లాడుతూ, కాపు ఉద్యమ జే ఏ సి 2015 నుంచి కాపుల సంక్షేమ కోసం పాటు పడుతుంది అని గుర్తు చేశారు. జాతీయ స్తాయిలో ముద్ర గడ నాయకత్వంలో జైలుకి వెళ్లి, స్టేషన్లలో పడిగాపులు కాసిన నేతలు వున్నారు. చిత్త శుద్ధితో పోరాటం చేసి వెనక్కు చూస్తే బాధ మిగులుతుంది. కాపులకు ప్రభుత్వ భరోసా లేదు. బీసీ జాబితాలో చేరిస్తే మేలు జరుగుతుంది. తమ పోరాటంలో 80 శాతం సక్సెస్ాయ్యాం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన రిజర్వేషన్ నివేదిక ఇవ్వాలి. 20 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.వచ్చే ఎన్నికల్లో కాపు ఓట్లు కావాలి అంటే తమ సమస్యలు కోల్డ్ స్తోరేజి నుంచి తీయాలి అని డిమాండ్ చేశారు. 28 శాతం జనాభా ప్రకారం టికెట్స్ ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సీట్లు నామినేటెడ్ పోస్టులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తూర్పు కాపులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. రాయల సీమ లో కూడా కాపులకు ప్రాధాన్యత లేదు.కాపు జే ఏ సి ద్వారా ముద్ర గడ పద్మనాభం కి రాజకీయ పార్టీలు సముచిత గౌరవం ఇవ్వాలి అని కోరారు.కాపు నాడు నేత సాయి సుధాకర్ మాట్లాడుతూ, కాపులకు 25 శాతం టిక్కెట్లు ఇవ్వాలి అని కోరారు. ఎక్కువ టిక్కెట్లు ఇచ్చే వారినే గెలిపిస్తాము అని స్పష్టం చేశారు.గతంలో రెండు టిక్కెట్లు ఇచ్చేవారు. కాపుఉద్యమ నేతలకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. కాపు నాడు నేతఆకుల రామకృష్ణ మాట్లాడుతూ, జే ఏ సి లో కాపు సమస్యలు మీద చర్చ జరిగింది. కాపులను బీసీల్లో చేర్చాలి అని కుప్పు స్వామీ కమిటీ సిఫారసు చేసినాఅమలు చేయలేదు. ఏటా వెయ్యి కోట్ల తో సంక్షేమం కోసం నిధులు ఇస్తామని మాట తప్పారు. కాపు కార్పొరేషన్ ఏర్పాటు, విదేశీ విద్య, కాపు భవన్లు నిర్మాణం చేస్తాము అన్నారు. సి ఎం జగన్ ఏటా రెండు వేల కోట్లు ఇస్తాము అన్నారు. తీరా ఇప్పుడు అన్ని పథకాలు కింద కాపులకు 30 వేల కోట్లు ఇచ్చాము అంటున్నారు. వైసీపీ ప్రభుత్వంకాపు నేతలు పేర్లు కొన్ని కొత్త జిల్లాలకు పెట్ట లేదు అని విచారం వ్యక్తం చేశారు. కాపులకుసామాజిక న్యాయం చేయాలిఅని కోరారు.బాక్సింగ్, జూడో ,రెజ్లింగ్ కోచ్ పాండు రంగ రుక్మాకర్ ను ఘనంగా సత్కరించారు. తైక్వాండో పోటీల్లో కాంస్య పతకం సాధించిన అతని శిష్యుడు నీ సన్మానించారు. మీడియా సమావేశంలో జిల్లా కాపు నాడు నేతలుబీ ఎన్ మూర్తి, నక్కా వెంకట రమణ, తోట నగేష్, కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు, కే.సత్యనారాయణ, శ్రీదేవి, నల్లా విష్ణు, వాసు రెడ్డి యేసు దాసు, చందు జనార్ధన్, ఆరెడ్డి ప్రకాష్, ముత్యాల రామ దాస్, కిక్కిరెళ్ళ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నల్లమారమ్మ తల్లి జాతర మహెూత్సవం

### వేకువజాము నుంచి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

### మొక్కులు, ముడుపులు, పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పించిన భక్తులు

### అమ్మవారిని దర్శించిన పలువురు ప్రముఖులు



అనకాపల్లి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని ఏడు గ్రామాల ఆరాధ్య దైవం, ఆయా గ్రామాల గ్రామ దేవత నల్లమారమ్మ తల్లి జాతర మహెూత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సత్యనారాయణపురం, రామభద్రాపురం, రామాపురం, బీఅర్టి కాలనిలలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. గత 35 సంవత్సరాలుగా ఆయా గ్రామాల్లో ఏకరాత్రి ఉత్సవంగా జరుగుతున్న ఈ జాతర ఎంతో ప్రసిద్ధిచెందింది. పండగ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. గ్రామాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామంలోని ఇళ్లన్నీ బంధు మిత్రులతో కళకళలాడాయి. పండగ సందర్భంగా భారీ స్టేజీ ప్రోగ్రాములు, సాంస్కృతిక కార్యక్రమాలు, నేల వేషాలు, కేరళ మంగళ వాయిద్యాలు నడుమ జాతర ఆద్యంతం భక్తులతో కళకళలాడింది. ఆయా గ్రామాల్లోని కొలువైన అమ్మవారిని దర్శించేందుకు భక్తులు ఆలయాల వద్ద క్యూ లైన్లలో బారులు తీరారు. రహదారి నిండా కళ్ళు చెదిరే భారీ విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సంధర్భంగా ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా టీడీపి, జనసేన ఉమ్మడి శాసన సభ అభ్యర్థి కొనతాల రామకృష్ణ, టీడీపి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్, పలువురు వ్యాపార ప్రముఖులు, సంఘ సేవకులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు పొందారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆయా ఆలయ కమిటీ సభ్యులు ముమ్మర ఏర్పాట్లను చేశారు.

# 12 వ వార్డులో ఎం వీ పాదయాత్ర

### గడపగడపకుమహిళలు హారతులు



ఆరిలోవ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్: విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమయకర్త ఎం వి వి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ దారిపొడుగన మహిళలు హారతులు పడుతున్నారు. జీవీఎంసీ 12వ వార్డులో మంగళవారం ఉదయం సింహగిరి కాలనీ, వినాయక నగర్, పెదగదిలి, ప్రాంతాలలో ఎంవివి వార్డు కార్పొరేటర్ అక్క రమాని రోహిణి రామన్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గం లో 50 రోజుల నుంచి చేస్తున్న సుదీర్ఘ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారి నుండి ఆదరణ అభిమానము ద్వారానే 50 రోజులు పాదయాత్ర చేశామని, గడపగడపకు వెళ్లేటప్పుడు సమస్యలను తెలుసుకుంటూ సత్వర చర్యలు వెంటనే చేస్తున్నామని సత్యనారాయణ తెలిపారు. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సారథి గా గడపగడపకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని రానున్న ఎన్నికల్లో మరల ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా స్థానికులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీ పాదయాత్ర 50 రోజులు పూర్తయిన నేపథ్యంలో అభిమానులు కార్యకర్తల మధ్య సమక్షంలో భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు కన్నే టి సుబ్బారెడ్డి, సత్తి మందారెడ్డి, కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఓడించండి

### - సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ పిలుపు



**విశాఫట్నం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో ముఖ్య మంత్రి జగన్ ను ఓ డించండి అనిఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ పిలుపు ఇచ్చారు. ఆయన డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో మంగళ వారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 12,918 గ్రామాల్లో గల3.50 కోట్ల ప్రజలుకోసం ఢిల్లీ వరకు ఉద్యమం చేస్తున్నాము అని గుర్తు చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి వీడడం లేదు. 16 న్యాయమైన డిమాండ్లసాధనకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలు వద్ద నిరసన చేస్తున్నాము. అన్ని రాజకీయ పార్టీల ఎం పి టి సి, జెడ్ పి టి సి, కౌన్సిలర్ల, కార్పొరేటర్ల ద్వారా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీ ఓటమి కోసం పిలుపు ఇచ్చాం.వైసీపీ ఓటమి తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. ఎన్ని పోరాటాలు చేసినా సర్కారు స్పందించడం లేదు. ఇంటింటి ప్రచారం చేసి జగన్ చేసిన అన్యాయం వివరిస్తాము. కేంద్రం ఇచ్చిన 6,848 కోట్ల నిధులు దారి మళ్లించారు.ఉపాధి హామీ నిధులు కూడా పక్క దారి పట్టించిప్రజలకు ఆ న్యాయం చేశారు. వైసీపీ ప్రభుత్వంసుమారుగా 50 వేల కోట్ల నిధులు ఇవ్వకుండా స్వంత పథకాలకు వినియోగించారు. నవ రత్నాల లోరెండు రత్నాలకు గ్రామాల నిధులు మళ్లించారు. గ్రామాల్లో తాగు నీరు, సాగునీరు, కాలువలు, రోడ్లు, వీధి లైట్లు వేయడం లేదు. సర్పంచులు కి గౌరవ వేతనం ముష్టి మూడు వేలు ఇస్తున్నారు. వాలంటీర్లకు రూ.ఐదు వేల వేతనం ఇస్తున్నారు. సర్పంచులు దమ్మీలు అవ్వడం వైసీపీ సర్కారు యోచన. మూడో రాజధాని విశాఖ అంటున్నారు.సర్పంచులు, వాలంటీర్స్ ఎవరు కావాలో జగన్ తేల్చుకోవాలి. నిధుల మళ్లింపు మీద హై కోర్టులో కేసు వేసినా హియరింగ్ రాకుండా కుట్ర చేస్తున్నారు. సి ఎం జగన్ దించడానికి తాము కూడా సిద్దంఅని పేర్కొన్నారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుమాట్లాడుతూ, మూడేళ్లుగా ఉద్యమాలు నడుస్తున్నాయి రెండో దశ కింద అసెంబ్లీ ముట్టడి చేశాము. జిల్లా అధ్యక్షుడుముత్యాల రావు మాట్లాడుతూ, రాజ్యాంగ, చట్ట బద్ద మైన పాలన చేయడం లేదు. గ్రామాలకు మూడేళ్లుగా గ్రాంట్లు ఇవ్వడం లేదు. వైసీపీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి ద్వారా సత్తా చూపిస్తాం అని హెచ్చరించారు.సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వం పంచాయతీల మీద ఉక్కుపాదం మోపుతోంది. సర్పంచులు ఉత్సవ విగ్రహాలు మాదిరిగా తయారయ్యారుఅని విచారం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ, రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో వైసీపీ నీ వైసీపీ సర్పంచులు కూడా వోడిస్తారు అని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మాజీ జెడ్ పి టి సి సభ్యుడు అమ్మోరు పాల్గొన్నారు.

# పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



అనంతపురం ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఎంపీడీవో అప్పలనాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆదేశాల మేరకు ఆదివారం మూడో తారీఖున జరగబోయే పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ఎంపీడీవో ఎన్న అప్పలనాయుడు తెలిపారుఎన్ అప్పలనాయుడు తెలిపారు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల మొత్తం మీద జీరో నుండి ఐదు సంవత్సరాల లోపు 4362 మంది పిల్లలు 46 బూత్ లలో, 15 సచివాలయం పరిధిలో అంగనవాడి ఆశ వర్కర్లు పాల్గొంటారని ప్రతి టీం లో నలుగురుచొప్పున, ఉంటారని పల్స్ , పల్స్ పోలియోని విజయవంతం చేయాలని ఇందులో సర్పంచులు ఎంపీటీసీలు భాగస్వాములు కావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,ఎన్ అప్పలనాయుడు , పీహెచ్సీ డాక్టర్ గంగు నాయుడు ఎంఈఓ పద్మావతి, సిడిపిఓ శ్రీదేవి సిహెచ్ డాక్టర్ సాంబమూర్తి కార్యదర్శులు పాల్గొన్నారు

### ఆనంద్ మార్గ్ ఆశ్రమం పిల్లలకు

# నిత్యవసర వస్తువులు అందజేత

ఆరిలోవ, ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ )వరల్డ్ ఎన్జీవోడిని పురస్కరించుకొని ఆరిలోవ లో ఉన్న చైల్డ్ హెల్ప్ ఫౌండేషన్ ఇండియా సంస్థ ఇందిరా గాంధీ నగర్ లో ఉన్న ఆనంద్ మార్గ్ చిల్డ్రన్ హెూమ్ కునిత్యవసర వస్తువులను మంగళవారం సాయంత్రం అంద చేసింది. సంస్థ అడ్మిన్ నీలి సుబ్బలక్ష్మి, ఇతర సంస్థ ప్రతినిధులు హెూమ్ లో పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. దీంతోపాటు బియ్యం, కాయగూరలు అందజేశారు. ఆనంద్ మార్గ్ ఆచార్య సౌమ్యానంద అవధూత, ఆనంద మార్గ్ సంస్థ సీనియర్ సభ్యుడు ఆర్ ఎ పాత్రో చైల్డ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలందరికి రక్ష

## 315 మందికి వైద్య సేవలు



**కొత్తవలస, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని పీహెచ్సి వియ్యంపేట పరిధిలో గల నిమ్మళపాలెం సచివాలయం పరిధిలో గల అప్పన్నపాలెం పంచాయతీ లో జగనన్న సురక్ష మెగా వైద్య శిభిరం సర్పంచ్ కోన దేముడు, సెక్రటరీ అప్పారావు ఆధ్వర్యంలో 315 మందికి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారి డా "ఇ. గోపాలకృష్ణ తెలిపారు. జగనన్న సురక్ష శిభిరం లో బీపీ, షుగర్, హెచ్. బి., యూరిన్ టెస్ట్, మలేరియా, డెంగీ, టీబీ స్పూటమ్ టెస్ట్ చేసి అందరికి ఉచితంగా మందులు అందజేశారు. శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులు డా " జ్యోతి ప్రియాంక 72 మందికి కళ్ళు తనిఖీ చేసి 12 మందికి కంటి ఆపరేషన్ స్ కి రిఫర్ చేసినట్లు తెలిపారు. ఆర్థోపెడిక్స్ డాక్టర్ జి. రవి తేజ 57 మందికి తనిఖీ చేసి ఇద్దరినీ కేజీహెచ్ కి రిఫర్ చేసారు. స్త్రీ వైద్య నిపుణులు కె. జ్యోతిర్మయి 44 మందికి తనిఖీ చేయగా నలుగుర్ని ఎస్. కోట ఏరియా ఆసుపత్రి కి రిఫర్ చేసినట్లు తెలిపారు.జనరల్ ఒపీ 94 మందికి డా " గోపాలకృష్ణ తనిఖీ చేసినట్లు తెలిపారు.జగనన్న సురక్ష క్యాంపు లో అప్పన్న పాలెం, దత్తి, ధన్నినపేట, జిందాల్ వర్కర్స్ కి వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిమ్మళపాలెం వై. సి. పి. నాయకులు కె. శ్రీనివాసరావు,ఆతవ రమేష్, పి. నాగేశ్వరావు, బి. అప్పలనాయుడు, పీహెచ్సి సిబ్బంది, సచివాలయం సిబ్బంది,వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మడ్డువలస వంతెన వద్ద భారీ అగ్ని ప్రమాదం

# కాలిన చెరుకు ముక్కలు, మోటార్లు



**వంగర, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మడ్డువలస ప్రాజెక్టు వంతెన వద్ద సంభవించిన భారీ అగ్నిప్రమాదం వల్ల చెరుకు నాట్లు, నాలుగు మోటార్ లు అగ్నికి అహుతయ్యాయి. మంగళవారం సాయంకాలం సంభవించిన అగ్ని ప్రమాదంకు చాలావరకు నష్టం వాటిల్లింది. అంతే కాకుండా బారీ అగ్ని ప్రమాదం వల్ల విద్యుత్ వైర్లు కు నష్టం వాటిల్లి నట్లు సంబంధిత అధికారుల సమాచారం. వంతెన సమీపాన గడ్డికి నిప్పు ఎవరు పెట్టిందీ, ఏ విధంగా సంభవించిందన్నది పక్కన పెడితే,గడ్డి మీద ను విద్యుత్‌వైర్లు,బోనుమధుకు సంబందించిన మోటార్లు, చెఱకు మొక్కులు కాలి పోయి తీవ్ర నష్టం వాటిల్లింది.మడ్డువలస వంతెన సమీ పాన సంభవించిన ఈప్రమాదం ను వెంటనే అగ్నిమాపక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలియజేయటం తో రెండు వాహనాలు తో వచ్చిన అగ్ని మాపక సిబ్బంది ఎంతో కష్టంతో అగ్ని ప్రమాదాన్ని నిలువరించారు.సకాలంలో ఈ అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాన్ని నిలు వ రించక పోతే పక్కనే ఉన్నటువంటి చెరుకు పంటకు పూర్తిగా నాశనం అయ్యేదని,అగ్ని మాపక సిబ్బంది సకాలంలో వచ్చి అగ్నప్రమాదం జరగ కుండా కాపాడారని రైతులు స్పష్టం చేశారు. ఆ ప్రాంతాల నుండి వెళ్తున్న జాయింట్ కలెక్టర్, తాసిల్దార్ సుధాకర్ రావు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న అధికారులకు అడిగి తెలుసుకున్నారు.

# బిందు తుంపర సేద్యంపై దృష్టి సారించాలి



**తెర్లాం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** 2023–24ఏడాదిలో రైతులు తమ పంటలు తో పాటు బిందు తుంపర సేద్యం పై దృష్టి సారించాలి అని బిందు తుంపర వ్యవసాయ సంచాలకులు లక్ష్మీనారాయణ సూచించారు. మంగళ వారం మండలం లో గల అంట్ల వార రెవెన్యూ గ్రామ రైతులు తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిందు తుంపర సేద్యం ద్వారా అధిక దిగుబడులు వస్తాయని ఆయన అన్నారు. అందుకు ప్రతీ రైతు బిందు తుంపర సేద్యం పై దృష్టి సారించాలి అని మరో సారి సూచించారు. ఏ.పి.ఎం. ఐ.పి ద్వారా అందుకున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తోటలలో సాగు చేసిన కాయ కూర లు అపరాలు పంటలు అధిక దిగుబడులు వస్తాయని తద్వారా అధిక ఆదాయం పొంద వచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు మండల వ్యవసాయ అధికారి కె. సునీల్ కుమార్ అసిస్టెంట్ అధికారి వెంకటేష్ ఏ.పి.ఎం. ఐ.పి. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ మేనేజ్మెంట్లో

# ఆరితేరిన జగన్మోహన్ రెడ్డి

## మండల సచివాలయ కన్వీనర్ జగన్నాధ రావు కితాబు



**రావికమతం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పథకాలు వలన లబ్ధి పొందిన వారిని పార్టీ విధేయులుగా మలుచుకోవడంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపిన సూచనలు ఆణి ముత్యాలని మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం తాడేపల్లి లో నిర్వహించిన సమావేశం అనంతరం జగన్నాధ రావు నేటి దినపత్రిక సూర్య విలేకరితో ఫోన్లో మాట్లాడుతూ గత కొంతకాలంగా రాజకీయాలలో కొనసాగుతున్నప్పటికీ పోలింగ్ బూత్ మేనేజ్మెంట్ పై తాను పూర్తిగా వెనుకబడ్డానని జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభ లో ప్రసంగం తర్వాత తెలుసుకున్నానని వివరించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం, నిరుపేదలకి లబ్ధి చేకూర్చడం గెలుపుకు రాజబాటలు వెయ్యవని సిద్ధం సభ ద్వారా అవగా హన వచ్చింది అన్నారు. ఈ సభలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సూచనలు మండలంలో క్షేత్రస్థాయిలో అమలుచేసి బూత్ కమిటీ నెంబర్లు చైతన్యవంతులు చేసి వైఎస్ఆర్ సీపీకి ఓటర్లు పట్టం కట్టేందుకు కృషి చేస్తానని జగన్నాధ రావు తెలిపారు.

# అరకు ఘాట్ రోడ్డులో వ్యాన్ బోల్తా



**అరకులోయ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** అరకులోయ ఘాట్ రోడ్డులో ఓ వ్యాను ప్రమాదవశాత్తు మంగళవారం బోల్తా పడింది. ఘాట్ రోడ్డులోని బీసుపురం గ్రామ సమీపంలో గల మలుపు వద్ద వ్యాన్ ప్రమాదానికి గురైం ది. అంతర్రాష్ట్రం చత్తీస్గడ్ నుంచి అరకులోయ మీదుగా విజయనగరంకు పలు రకాల నిత్యవసర సరుకులు తీసుకు వెళుతున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వ్యాన్‌లో ఉన్న సరుకులు ఘాట్ రోడ్ ఇరువైపులా చెల్లాచెదురయ్యాయి. రోడ్డుకు ఎడమవైపు వ్యాన్ బొల్తాపడడంతో వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగలేదు. ఈ ఘటనలో నుంచి డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ఉండకపోతే ప్రాణం నష్టం జరిగి ఉండేదని పలువురు ప్రయాణికులు, వాహన చోదకులు అన్నారు.

# వైద్య శిబిరాలు ఉపయోగకరంగా ఉన్నాయి



**రావికమతం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఉపయోగకరంగా ఉన్నాయని రోగులు తెలిపారు. మండలంలో గుడ్డిప గ్రామంలో మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి 300 మందికి పైగా తరలివచ్చారు. వీరికి అవసరమైన వైద్య పరీక్షలును డాక్టర్ దుర్గాప్రసాద్, స్మృతి, అశోక్ కుమార్ నిర్వహించారు. ముఖ్యంగా గర్భిణీలు అధిక సంఖ్యలో తనిఖీ చేయించుకున్నారు. వీరందరికీ ఉచితంగానే మందులను పంపిణీ చేశారు. కార్పొరేట్ స్థాయి వైద్యం గ్రామస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వనికి రోగులు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ కే.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాడుగుల మోదకొండమ్మ తీర్థం



**వి.మాడుగుల, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మంగళవారం మాడుగుల శ్రీమోదకొండమ్మ తీర్థ మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండి భక్తుల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలు, ఎడ్ల పందాలు, గుర్రం పందాలు చేశారు.

# ఆవలింగి గ్రామంలో సూపర్ సిక్స్ ప్రచారం :కత్తిరి




**సారవకోట, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం ఆవలింగి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలను సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బోర ధనుంజయ నాయుడు, ముద్దాడ లక్ష్మణరావు, బలగ భాస్కర తదితరులు మరియు టీడీపీ కార్యకర్తలు నాయకులు అలాగే జెనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గున్నారు కత్తిరి వెంకటరమణ మాట్లాడుతూ రాబోయేది టీడీపీ ప్రభుత్వం అని ఇక ప్రజలకు ఎటువంటి కష్టాలు ఉండవని నారాచంద్రబాబు ముఖ్యమంత్రి అవడం ఖాయమని తెలిపారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారని కత్తిరి పేరుకున్నారు ఈ సూపర్ సిక్స్ పథకాలు మహిళకు ఉచిత బస్సు సౌకర్యం అలాగే ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ లు నిరోగ్యాస్తులకు నెలకు మూడు వేల రూపాయలు ప్రతి రైతు కు ఏడాదికి ఇరవై వేలు రైతు భరోసా ఇస్తారని ఆయన తెలిపారు.

## చంద్ర శేఖర్ ఆజాద్ వర్ధంతి వేడుకలు ఘనం



**తెర్లాం, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయంలో చంద్ర శేఖర్ 93వ వర్ధంతి వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. గ్రందాలయ అధికారి సి హెచ్. కృష్ణ మూర్తి అజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1906 ఉత్తర ప్రదేశ్ లో ఆయన జన్మించారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాల్గొని భారతీయ లకు స్వేచ్ఛా స్వాతం త్ర్యాన్ని తెచ్చేందుకు ఎంతో కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అలాగే ఎన్నో ఓ డుడుకులకు లోనై బ్రిటిష్ ప్రభుత్వం కి చరమ గీతం పాడే దుకు పోరాటంలో పాల్గొన్న పోరాట యోధుడు గా అభి వర్ణించారు. చంద్ర శేఖర్ ఆజాద్ సేవలపై న పిల్లలకు పాఠకులకు అనేక సూచనలు అందించారు. కార్య క్రమంలో ఆయనతో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మేము సిద్ధం మాబూత్ సిద్ధం సమావేశంకు వెళ్లినరామారావు

**- సమావేశముకు వెళ్లిన వైకాపా కన్వీనర్ రామారావు తదితరులు**

**- గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై మంగళగిరిలో మంగళవారం జరిగిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కీలక సమావేశానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఉరిటి రామా రావు తదితరులు తరలివెళ్లారు. త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌లు గ్రామ సచివాలయ కన్వీనర్లు తదితరులతో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో గెలుపే లక్ష్యంగా ఎన్ని కల్లో అనుసరిం చాల్సి న వ్యూహంపై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. మండల వైకాపా కన్వీన ర్ రామారావు తోపాటు బాణాల సురేష్ తదితరులు మేము సిద్ధం మాబూ త్ సిద్ధం కీలక సమావేశంకు హాజర య్యారు.

## వైకాపా నుండి తెదేపాలో చేరికలు



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** విజయనగరం పట్టణం 20వ డివిజన్ కు చెందిన పీరా రసూల్, మున్నా, శంకర్, అన్వర్, బాబ్జి, 25 కుటుంబాల ముస్లిం మైనారిటీ వారు ఈరోజు సాయంత్రం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో తెలుగుదేశం – జనసేన పార్టీల విజయ నగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపా టి అది తి విజయలక్ష్మి గజపతి సమక్షంలో వైకాపా పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది.

# పని వేళల్లో వెలుగు కార్యాలయంకు తాళం

**- సిబ్బంది మొత్తం తాళం వేసి వెళ్లడం పట్ల పలువురు ఆశ్చర్యం**

**- తాళంవేసి వెళ్ళకూడదన్న నిబంధనను మరిచిన అధికా రులు**

**- తమకు ఎవరు ఏమి చేస్తారన్న ధీమాతో ఉన్న అధికారులు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** కార్యాలయ పనివేళల్లో తాళం వేసి వెళ్ళకూడదన్న నిబంధనను మండల వైయ స్సార్ క్రాంతి పదం సిబ్బంది మరిచారు. జిల్లా కేంద్రానికి అతి దగ్గరలో గరుగుబిల్లి మండలం ఉందన్న విషయమును వైయస్సార్ కాంతి పదం అధికారులు మరిచి తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్న నానుడిని నిజం చేశారు. తమకు ఎవరు ఏమి చేస్తారన్న ధీమాతో మంగళవారం సిబ్బం ది మొత్తం కార్యాలయానికి తాళం వేసి బయటకు వెళ్లారు. ఉన్నతా ధికారులు ఎక్కడైనా సమావేశం నిర్వహించిన..లేదా ఏ పథకం ప్రారంభించిన సమయంలో సమావేశం నిర్వహించి నప్పుడు లేదా సిబ్బంది ఇతరత్రా ఏ కార్యక్ర మంకు హాజరైనా కనీసం కార్యాల యంలో ఒకరిద్దరైన ఉండాల్సి ఉంది .అయితే మంగళవారం మండల వైయ స్సార్ క్రాంతి పదం సిబ్బంది తమకు ఎవరు ఏమి చేస్తారన్న దీమాతో ఏకంగా కార్యాల యానికి తాళం వేసి సిబ్బంది మొత్తం బయటకు వెళ్లారు. ఈ సమయ ములో వైఎస్సార్ క్రాంతి పదం కార్యాలయముకు వెళ్ళిన పలువురు సిబ్బంది ఎవరు లేకుండా ఉండడం చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కార్యాలయ పనివేళల్లో ఏకంగా సిబ్బంది మొత్తం తాళం వేసి ఎలా వెళ్తారని పలువురు విమ ర్శిస్తు న్నారు. ఇప్పటికే మండల వైయస్సార్ క్రాంతి పదంలో పనిచేస్తున్న పలువురు సిబ్బం ది వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి కార్యక్రమా లను పర్యవేక్షించాల్సి ఉన్న ప్పటికీ కార్యాలయంకే పరిమితం అవుతున్నారన్న అపవాదు ఉంది. అయిన ప్పటికీ మండల వైయస్సార్ క్రాంతి పదం మండల స్థాయి అధికారి కనీసం పట్టించు కోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఒకరి ద్దరు సీసీలు కార్యాలయానికే పరిమితం అవుతూ కేటా యించిన గ్రామాలకు వెళ్లకుండా కార్యాలయంలోనే కాలక్షేపం చేస్తున్నారు. ఉన్నతాధికారుల నిర్దేశించిన ఏ సమా చారం సేకరించాలన్న కార్యా లయం లోనే ఉండి చరవాణి ద్వారా సేకరిస్తున్నారు. ఈవిషయ ముపై వైయస్సార్ క్రాంతి పదం మండల స్థాయి అధికారి కనీసం పట్టించుకోవ డంలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆయా గ్రామాలకు కేటాయించిన సీసీలను మీకు కేటాయించిన గ్రామాలకు ఎందుకు ఎప్పటి కప్పుడు వెళ్ళడం లేదన్న అడిగిన దాఖలాలు లేవు. మండల స్థాయి అధికారి మెతక వైఖరి వహిస్తూ దిగువ స్థాయి సిబ్బంది విధులను సక్రమంగా నిర్వ హించాలన్న విషయ మును చెప్పిన దాఖలాలు లేవని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా డిఆర్ డి ఏ అధికారులు పట్టించుకుని మండల వైయ స్సార్ క్రాంతి పదం అధికారుల పనితీరు మెరుగు పడేలా చర్య లు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తు న్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర భవనానికి శంకుస్థాపన



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర భవనానికి ఈరోజు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. స్థానిక అంబేద్కర్ జంక్షన్లో ఉన్న భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో మరో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం కోటి 55 లక్షల రూపాయల అంచనా వ్యయం తో విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈరోజు అంబేద్కర్ విజ్ఞాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడారు అంబేద్కర్ భవనం శిధిలావస్థకు చేరుకోవడంతో అంబేద్కర్ అభిమానులు తనను కలిసి నూతన భవనాన్ని నిర్మించాలని కోరగా అందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు. కోటి 55 లక్షల రూపాయలతో అంబేద్కర్ విజ్ఞాన భవనం పేరిట నూతన భవనాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఇందుకోసం 40 లక్షల రూపాయలు ఇప్పటికే మంజూరైనట్లు కూడా తెలిపారు. భారత రాజ్యాంగాన్ని లిఖించిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను అనుసరించాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. దళితులకు హరిజనులకు మాత్రమే కాకుండా యావత్ భారతదేశానికి అంబేద్కర్ తండ్రి వంటి వారిని కొనియాడారు. ఎంతో మేధోసంపత్తితో ఆనాడు రచించిన భారత రాజ్యాంగం నేటి వరకు కొనసాగడం ఆయన విజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం అనంతరం అన్ని జాతులు, కులాలు, మతాలు, వర్గాలు తెగలు, కలిసిమెలిసి జీవించడానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే మూల కారణమని శ్లాఘించారు. త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బోనెల ధనలక్ష్మి, పట్నాన పైడిరాజు, పొట్నూరు శ్రీనివాసరావు, రేగాన రూపాదేవి, దాసరి సత్యవతి, పట్టా ఆదిలక్ష్మి, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటలు పరిశీలించిన శాస్త్రవేత్తలు

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** గరుగుబిల్లి మండలం తోటపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలోని నందివానివలస గ్రామంలో మరడాన అప్పలనా యుడు పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్న పలు పంటలను మంగళవారం శాస్త్ర వేత్తలు పరిశీలించారు. ఈ మేరకు శాస్త్రవేత్తలు మానస సరోజినిలు పంటలను క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ పర్యవేక్షణలో నిరంతర ఆదాయం వచ్చే ఏటీఎం మోడల్ గురించి 365 రోజులు భూమిని పచ్చదనంగా ఉంచి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అప్పలనాయుడు వివరించారు. రైతుకు ఒక ఎకరంలో వచ్చే ఆదాయం కంటే రెట్టింపు నాలుగు రెట్లు ఆదాయం వచ్చేలా వ్యవ సాయం చేసే విధానం శాస్త్రవేత్తలు పరిశీలన చేశారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

### జిల్లా ప్రజా రవాణాధికారి సిహెచ్ అప్పలనారాయణ



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా లో గల పదవ తరగతి విద్యార్ధులకు మార్చి 18 వ తేది నుండి 30 వ తేది వరకు జరుగ బోయే పబ్లిక్ పరిక్షలకు హాజరగు చున్న విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం జిల్లా లో బస్సులను నడుపుచున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి సిహెచ్ అప్పలనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు. విద్యార్ధులు తమ నివాసం నుండి పరీక్షా కేంద్రాల కు వెళ్ళే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు బస్సులలో తమ యొక్క హాల్ టికెట్ ను చూపించి ఉచితముగా ప్రయాణించవచ్చనీ ఈ అవకాశం పరిక్షలు జరిగే రోజులలో మాత్రమే అనుమతిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులంద రూ సద్వినియోగం చేసుకుని పరిక్షలకు సకాలములో హాజరై ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని కోరుచున్నామన్నారు.

# ఎంపీడీవోను కలిసిన ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు



గరుగుబిల్లి, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పైల సూర్యనారాయణ ను అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) కలిశారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యా లయంలో మంగళవారం ఎంపీడీవోను కలిశారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైనందున ఆయా గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు కోరారు. ఈ కార్య క్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జునరావు ఉన్నారు.

# 12.50 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారికి ప్రారంభోత్సవం



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: నగరంలోని 40వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రహదారిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. 12.50 లక్షల రూపాయలతో నిర్మించిన రహదారిని ప్రారంభించి ప్రజావినియోగంలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ లయ యాదవ్, స్థానిక కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయంగా ఐదేళ్లుగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషిచేసి సఫలీకృతులయ్యారని అన్నారు. దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని అన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే కాకుండా నగరాభివృద్ధికి ఆయన చూపిన శ్రద్ధ అభినందనీయమన్నారు. ఎన్నడూ లేనంత అభివృద్ధి నగరంలో జరగడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. మరింత అభివృద్ధి చేకూరాలంటే మరోసారి శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కార్పొరేటర్ వింత ప్రభాకర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి, మత్స సత్యనారాయణ, డివిఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు పేదలకు మరింత ఉపయుక్తంగా ఉండాలి

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: ఉచిత వైద్య శిబిరాలు పేదలకు మరింత ఉపయుక్తంగా ఉండగలవని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈరోజు స్థానిక గాజులరేగలో యువత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోలగట్ల వీరభద్ర స్వామి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పేదలకు అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన కూడా అక్కడున్న వైద్యులచే బీపీ వంటి పరీక్షలను స్వయంగా చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత శిబిరం నిర్వాహకులు ప్రసాద్, వైసీపీ నగర ప్రధాన కార్యదర్శి జామాన శ్రీనివాసరావు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఇచ్చిన స్ఫూర్తితో పేదలకు సేవా కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన పేదలకు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. సాధారణ వైద్య పరీక్షలైన బిపి, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులను



ఉచితంగానే అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన బాగా లభించింది అన్నారు. ఇదే ఉత్తేజంతో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కార్పొరేటర్ నడిపల్లి ఆదినారాయణ, వైసీపీ నాయకులు కనుగల రాజా, గార సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో సీఐ బాల సూర్యారావు



పరవాడ, ఫిబ్రవరి 27 ,మేజర్ న్యూస్ :రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలంలో గల అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల విషయమై ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమవుతున్నట్లు సి ఐ బాల సూర్యారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు .ఎన్నికల దృష్ట్యా మండలంలో గల కన్నూరు గ్రామంలో అక్కడి ప్రజలతో ఎన్నికలు జరిగే సమయంలో శాంతి భద్రతల విషయంలో ప్రజలు ఏరకంగా మెలగాలి అనే విషయాలతో పాటు గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారని తెలిపారు. ఎన్నికల సమయంలో అనుమానాస్పద వ్యక్తులు వస్తువులు విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల లో చదువుకుంటున్న 180 విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన తెదేపా నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారికి, నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు గారికి పార్టీ కుటుంబ సభ్యులు మరియు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ వారికి పుస్తకాలు, పెన్నులు ఇవ్వడం జరిగింది. వారి ఆదేశాల మేరకు ఈరోజు విజయనగరం మండలంలో గల రాకోడు, పినవేమలి కోరుకొండపాలెం గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న 180 విద్యార్థులకు 5 పుస్తకాలు, 2 పెన్నులు చొప్పున పార్టీ నాయకులు వేచలపు శ్రీను, కనకల రాంబాబు, చొప్ప రామారావు, వేచలపు రామసత్యం, గనివాడ రామసత్యం మరియు ఇతర పార్టీ నాయకులు వెళ్లి పంపిణి జరిగింది.

# వైకాపా నేతల కారణంగా విహారి ఆంధ్రా క్రికెట్ టీమ్‌ని వీడారు

### : జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్: వైకాపా నేతల కారణంగానే క్రికెటర్ హనుమ విహార్ ఆంధ్రప్రదేశ్ జట్టు నుంచి వైదొల గారని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్రీడలపై కూడా వైసీపీ దౌర్భాగ్య రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రతిభావంతుడైన క్రికెటర్ హనుమ విహారి ని వేధించారని, ఇంతకంటే సిగ్గుచేటు ఇంకేముంటుందని అన్నా రు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారుల జీవితాలతో చెలగాట మాడ టం బాధాక రమన్నారు. వైకాపా నాయకులు అన్నింటిలో నీచ రాజకీ యాలు ఆడుతు న్నారని, రాష్ట్ర ప్రతిష్టను అన్నివిధాలా నాశనం చేశారని దుయ్యబట్టారు.

# రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన గొల్ల బాబురావుకి శుభాకాంక్షలు తెలిపిన చెక్కా సుజాత



పాయకరావుపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్:రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావును కోట ఉరట్ల మండల వైస్ ఎంపీపీ చెక్కా సుజాత మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ను పూలదం డ, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది రాష్ట్రంలో దళితులు అందరికీ ఇచ్చిన గౌరవం అని కొనియాడారు. రాబోయే ఎన్నికలలో దళితులు అంతా అయన వెంటే ఉండి మళ్ళీ ముఖ్యమంత్రి గా గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ఇతర దేశాలకు ఆదర్శమని అన్నారు